



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

ఆదివారం | 15 ఫిబ్రవరి 2026

పేజీలు 8




## పేదల నోరు కొట్టి కాంట్రాక్టర్లకు దోచిపెట్టడమే బిజెపి సిద్ధాంతం

### -పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి

**కడప టౌన్, మేజర్ న్యూస్:** ఎంజిఎన్ఆర్ఈజిఏ పరిరక్షణ పోరాటంలో భాగంగా కడప నగరం అల్మాస్ పేట,యానాది కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షురాలు డిఎన్ విజయ జ్యోతి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కడుపు కొట్టి కాంట్రాక్టర్లకు ప్రజాధనాన్ని దోచిపెట్టడమే బిజెపి విధానమని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా వర్గాలు చేపట్టిన నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆమె కృషి ఎంతో ఉందని అభినందించారు. అనంతరం డిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ కడప నగరంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ పోరాట యాత్రలో భాగంగా ఆమె కడప నగరంలోని యానాది కాలనీలో ప్రజల మధ్య ముఖాముఖిగా మాట్లాడి గ్రామీణ ఉపాధి హామీ పథకం అవసరతలు ఆవశ్యకతలు తెలిపారు. మిగతా 2లో

### తొలి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య

# స్ఫూర్తితో ఎదగాలి

### - జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ పిలుపు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దామోదరం సంజీవయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవా దృక్పథాన్ని పెంచుకోవాలని,దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రిగా ఎదిగిన నాయకుడు దామోదరం సంజీవయ్య అని సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు.శనివారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో దామోదరం సంజీవయ్య 105వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య దళిత కుటుంబంలో పేదరికంలో పుట్టాడని,అట్టడుగు స్థాయి నుండి దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా,కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పదవులను అధిరోహించి తన జీవితాన్ని సమాజం కోసం త్యాగం చేశారన్నారు.మద్రాసులో లా చదువుకొని తర్వాత రాజకీయాలలోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి స్థాయికి మరియు కేంద్ర మంత్రివర్గంలో పనిచేసే స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఏఐసీసీ ప్రెసిడెంటుగా రెండేళ్లు పనిచేశారని,ఈ సందర్భంగా గుర్తు చేశారు.హైదరాబాదులో ఉన్న సంజీవయ్య పార్కుకు ఆయన జ్ఞాపకార్థం



సంజీవయ్య పార్క్ అని నామకరణం చేశారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు,కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరమణ,కుమ్మరి మరియు శాలివాహన డైరెక్టర్ భావన,డివిఎంసి కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, చంద్రశేఖర్,మాల మహానాడు నాయకులు సుదర్శనం,ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్ర,సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది,సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు శ్రీ చైతన్య స్కూల్ బస్సుల ఢీ మహిళకు గాయాలు

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని రామన్నతలపల్లె గుణకణపల్లి మధ్యలో శివాలయం సమీపంలో మార్గమధ్యంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కోమనూతల (ఆర్టీసీ) బస్సు మరియు పులివెందులకు చెందిన శ్రీ చైతన్య హై స్కూల్ బస్సు పరస్పరం ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళకు చేయి విరిగినట్టు సమాచారం వెంటనే స్థానికులు ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే స్కూల్ బస్సులో






ప్రయాణిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడం ఊరట కలిగించింది. శ్రీ చైతన్య డ్రైవర్ అతివేగంగా రావడంతో ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు. ఈ కోమనూతల రూటులో ప్రైవేటీ స్కూల్ బస్సు డ్రైవర్లు అతివేగంగా వస్తున్నారని స్థానికులు మిగతా 2లో

## భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న గంగమ్మ దేవత



### -భక్తులు కోరిన కోర్కెలు తీర్చే శ్రీ అనంతపురం గంగమ్మ దేవత

### -రాయలసీమ ప్రాంతానికే తలమానికంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత

### -ఈనెల 17న చాగలగుట్టపల్లె అమ్మవారు జాగారం

### -18న నిండు తిరుణాల 19న మైల తిరుణాల

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్** భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగు బంగారంగా విరాజిల్లుతూ, సంతానం లేని వారికి సంతానాన్ని ప్రసాదిస్తూ, భక్తుల మిగతా 2లో





## శ్రీకోదండరామ మత్స్య సంఘం ఆధ్వర్యంలో చేపలు విడుదల

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు యందు శుక్రవారం కోదండరామ మత్స్య సంఘం ఆధ్వర్యంలో చెరువు చైర్మన్ పాటూరి గంగిరెడ్డి, ఙణా ఒంటిమిట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు చేతుల మీదుగా 2.5 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. మొత్తం నాలుగు రకాల చేపలను విడుదల చేసినట్లు మత్స్య సంఘం వారు తెలిపారు. అందులో బొచ్చే, రోకు, రూప్ చంద్, బంగారు తీగ జాతులకు చెందిన చేప పిల్లలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం ప్రెసిడెంట్ శెట్టిపోయిన పిచ్చయ్య. సెక్రెటరీ శెట్టి బోయిన నరసయ్య. అంకన లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

## అనిమియాపై పాఠశాల విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు..!



బద్వేల్ మేజర్ న్యూస్: బద్వేల్ పట్టణంలోని యు పి హెచ్ సి సురేంద్రనగర్ బాలుర హైస్కూల్లో శనివారం బెంగుళూరు లోని సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో, విద్యార్థి, విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు జరిగాయి, ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, 14 నుండి 40 సంవత్సరాల వారికి రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందన్నారు. బాల బాలికలకు, స్త్రీలకు హిమోఫిలియా సికిల్ సెల్ అనీమియా, ఎర్ర రక్త కణాల అసాధారణలకు మొదలగు రక్త పరీక్షలుచేయడంజరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఉచిత పరీక్ష మరియు కౌన్సిలింగ్ నిర్వహించడంజరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులుపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎం సుధా, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు శ్రీ చైతన్య స్కూల్ బస్సుల ఢీ మహిళకు గాయాలు

(మొదటి పేజీ తరువాయి)తెలిపారు. విద్యార్థులను తల్లిదండ్రులు ఆ స్కూలు యజమాన్యాన్ని నమ్మి బస్సులెక్కిస్తే పొరపాటున ఎక్కడైనా యాక్సిడెంట్ జరిగి ఏదైనా జరిగితే తల్లిదండ్రులు విలవిల లాడుతారు. అది ఒకసారి గుర్తించి స్కూల్ యజమాన్యం స్కూల్ బస్సు డ్రైవర్లకు నిదానంగా వెళ్ళమని చెప్పాలని స్థానికులు వివరించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## పేదల నోరు కొట్టి కాంట్రాక్టర్లకు దోచిపెట్టడమే బిజెపి సిద్ధాంతం

(మొదటి పేజీ తరువాయి)ఈ పథకాన్ని పేరు మార్చి కాంట్రాక్టర్ దోచిపెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు.ఈ పథకానికి 60శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం ఖర్చు పెట్టాలని చట్టంలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 2025 ఒక్క సంవత్సరమే 18 లక్షల మంది కూలీల జాబు కార్డులు తొలగించింది.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకే సరైన సమయానికి జీతాలు ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీ అటక ఎక్కించింది, పథకాలు ఎక్కడ అమలు కాలేదు. అలాంటి పరిస్థితుల్లో పేదవారికి కనీస కూడు పెట్టె ఉపాధి పథకానికి నిధులు ఎలా కేటాయించదన్నారు. నాడు గాంధీని గాడ్సే చంపితే, నేడు మోడీ గాంధీ పేరుతో ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని చంపేస్తున్నారన్నారు. అప్పట్లో గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాలు దృష్టి పెట్టుకొని ఎక్కడైనా వంద రోజుల పని చేసుకోవచ్చు కానీ నేడు ఒక కాంట్రాక్టర్కు పనులు అప్పగించి అతడు చెప్పిన రోజుల్లోనే పనిచేసుకోవాల్సి ఉంటుంది.అన్ని రాష్ట్రాలకు రాజధాని ఉంది ఆంధ్రప్రదేశ్కు రాజధాని ఉందా పోలవరం ప్రాజెక్టు ఇంకా ఎన్నేళ్లు కొనసాగిస్తారు తెలుసా రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని, ఎనిమిది గంటలే ప్రస్తుత కాలంలో పనిచేయలేక ఒత్తిడికి గురవుతుంటే ప్రతి కార్మికుడు 12 గంటలు పని విధానాన్ని తప్పు అని ఒక ఎంపీ కూడా సభలో అడగలేక పోతున్నారు. ఈ పథకానికి అప్పట్లో 500 కోట్లు ఖర్చు అయితే ఇప్పుడు 5000 కోట్లు ఖర్చు అవుతుంది, అంత డబ్బు ఎవరి జోబుల్లోకి వెళ్ళిపోతుంది. ఏ ఒక్క పార్టీ కూడా బిజెపిని అడగదు బిజెపిపై పోరాడుతున్న ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. చంద్రబాబు అన్ని పథకాలు కొనసాగిస్తున్నామంటాడు వారం వారం అప్పులు చేస్తాడు కేంద్రం దగ్గరకు పోయి మాకు డబ్బులు ఇవ్వండి అని అడుక్కుంటాడు, కానీ బీజేపీ విధానాలను ఒక్కసారి కూడా ఎత్తిచూపరు. జగన్మోహన్ రెడ్డి మోడీ ఏం పాడితే అలాగే తల ఊపుతారన్నారు.రాష్ట్రంలో బిజెపి అంటే బాబు ,జగను, పవను అన్నారు.బీజేపీ ప్రభుత్వంలో ప్రజలకు సరైన పరిపాలన లేదన్నారు. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్,వైయస్ రాజశేఖర్ రెడ్డిలు ప్రారంభించారన్నారు.అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ఎన్నో ఎకరాలను ప్రభుత్వ భూమి పంచిపెట్టాడు బ్యాంకు రుణాలు మాఫీ చేశాడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాడు. ఆరోగ్యశ్రీని కల్పించాడు. ఫీజు రియంబర్స్మెంట్ అందించాడు. ఉచిత విద్యుత్ అందించాడు. ముస్లిం కు ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్ అందించాడు. అలాంటి రామరాజ్యం రావాలంటే మళ్ళా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రావాలని ప్రజలందరూ మద్దతు పలకాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పార్లమెంట్ సాక్షి తెచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తామని పది సంవత్సరాలు ప్రత్యేక హోదా రాష్ట్రానికి అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఏ ప్రభుత్వానికైనా చిత్తశుద్ధి ఉంటే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అలీ ఖాన్, సుశీల్ కుమార్, అఖిల్, బాబు, కమల్, ధ్రువకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



## భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న గంగమ్మ దేవత

(మొదటి పేజీ తరువాయి)పాలిట కల్పతరువుగా సోబిల్లుతూ, నిత్యారాధనలతో అత్యంత విశేష పూజలందుకుంటున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర రాయలసీమ ప్రాంతానికే తలమానికంగా మారి ప్రతి ఏడాది మహాశివరాత్రి మరుసటి రోజున ప్రారంభమై మూడు రోజులపాటు అత్యంత వైభవంగా, లక్షలాదిమంది భక్తులతో, ప్రత్యేక అలంకరణ తో భక్తులకు దర్శనమిస్తున్న అనంతపురం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈనెల 17 రాత్రి చాగలగుట్టపల్లె అమ్మవారి జాగారం, 18న నిండు తిరణాల, 19న మైల తిరుణాల గ జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు.

### ఆలయ ప్రాశస్త్యం

ఈ ప్రాంత భక్తుల పాలిట కొంగుబంగారమైన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అనారోగ్యానికి గురైన వారికి అభయమిస్తూ, సంతానం లేని వారికి సంతానాన్ని ప్రసాదిస్తూ, భక్తుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతూ, నిత్యారాధనలతో అత్యంత విశేష పూజలు అందుకుంటున్న గంగమ్మ దేవత అమ్మవారు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో కొలువుతీరి ప్రతి ఏటా లక్షలాదిమంది భక్తులతో అంగరంగ వైభవంగా జాతర జరిపించుకుంటుంది. మహాశివరాత్రి పర్వదినం ముగిసిన రెండవ రోజు నుండి జాతర ప్రారంభమవుతుంది. అమ్మవారికి పుట్టినిల్లుగా భావించే కస్తూరాజుగారిపల్లె గ్రామంలోని చాగలగుట్టపల్లె నుండి గంగమ్మ దేవత ఉత్సవ విగ్రహాన్ని బ్యాండు మేళాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,బాణాసంచా నడుమ మద్దిరేవుల గ్రామం అప్పలరాజుగారిపల్లె, మార్గవాండ్లపల్లె, మద్దిచెట్టు, చౌటపల్లె ల మీదుగా గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి ఊరేగింపుగా తీసుకొస్తారు. దారి పొడవునా అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ జంతుబలులను ఇచ్చి భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటారు. చాగలగుట్టపల్లి అమ్మవారు ఉత్సవ విగ్రహం అనంతపురం గంగమ్మ దేవాలయం ప్రాంగణానికి చేరుకోగానే ఆలయ పూజారులు, ఈడిపల్లె గౌడ భక్తులు చాగలగుట్టపల్లె అమ్మవారికి కల్లు సాంగ్యం తో పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలోకి తీసుకువెళ్తారు. తడి బట్టలతో సాష్టాంగ నమస్కారంతో ఉన్న సంతానం లేని మహిళలు మీదుగా చాగలగుట్టపల్లె అమ్మవారి ఉత్సవ మూర్తిని అనంతపురం గంగమ్మ ఆలయంలోకి ప్రవేశింపజేసి, ఆలయం ముందు భాగంలో అమ్మవారికి బోనాలు సమర్పించి జంతుబలులను ఇస్తారు. శిద్దుల పూజ తో శిద్దుల ప్రసాదాన్ని సంతానం లేక వరపడిన మహిళలకు అందజేస్తారు. ఇప్పటినుండి జాతర ప్రారంభమై సినిమాను పూజలతో పాటు, బండలాగుడు పోటీలు, రాత్రికి చాందిని, కుంకుమ బండ్లు తిరగడం, రాత్రికి చెక్కభజన, ఆర్కెస్ట్రా, జబర్దస్త్ టీం తో ప్రత్యేక ప్రోగ్రాం, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చడం అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా చేయడంతో నిండు తిరణాలుగా భావిస్తారు.రెండవ రోజు మైల తిరుణాల రోజున స్థానిక ప్రాంత భక్తులు అమ్మవారికి జంతుబలులను ఇవ్వడం మొక్కులు తీర్చుకోవడంతో పాటు సాయంకాలం చాగలగుట్టపల్లె అమ్మవారు ఉత్సవ మూర్తిని తిరుగు ప్రయాణంలో అమ్మవారి ఇంటికి చేర్చడంతో తిరుణాల పరిసమాప్తం అవుతుంది.



**ఆలయ స్థల మహత్యం :** అనంతపురం గ్రామంలోని ప్యారంవాళ్ల పల్లెకు చెందిన ప్యారం బుడ్డారెడ్డి తన మామిడి తోటకు కంచ వేయడానికి కంప తొడుగులు కొట్టి ఎద్దుల బండితో తరలించే ప్రయత్నంలో ఒక కంప తొడుగు ఎంత ప్రయత్నించినా కదలకపోవడంతో ఏడు గాండ్ల ఎద్దులు కట్టి ప్రయత్నించినను లాభం లేకపోయేసరికి, ప్యారం బుడ్డారెడ్డి విచార వదనంతో ఆరోజు రాత్రి ఆలోచిస్తుండగా, మహా మంత్రాది శక్తులు కలిగిన చెల్లు వంశానికి చెందిన యాదవ కులస్తులైన చెల్లు నాగభూషణ, చెల్లు గంగాల పాలకొండు అనే వారు గంగిరెద్దులాట ఆడుకుంటూ ఆ గ్రామానికి చేరుకున్నారు. చెల్లు వంశీయులకు బుడ్డారెడ్డి కంపు తొడుగు విషయం తెలియజేయగా, వారు అక్కడ ఒక మహా శక్తివంతమైన గంగమ్మ దేవత వెలిసి ఉందని తెలియజేశారు. అదే రోజు రాత్రి బుడ్డా రెడ్డికి కూడా కలలో గంగమ్మ దేవత కనిపించి నాపై గల కంపతొడుగు నుంచి ఒక్కొక్క కొమ్మను తొలగించండి,నేను మీకు ప్రత్యక్షమవుతానని అదే స్థలంలో నాకు గుడి నిర్మాణం చేపట్టాలని తెలిపినట్లు పురాణం. అదే గ్రామంలో శ్రీ అనంత వరదరాయులనే దేవతా మూర్తి వెలసి, బుడ్డా రెడ్డికి కలలో కనిపించి తాను గంగమ్మ దేవత శక్తి ముందు ఎదురు నిలవలేనని, కావున, ఎడ్ల బండి సాయంతో దిన్నెపాడు గ్రామానికి చేర్చవలసినదిగా చెప్పారు. బుడ్డారెడ్డి తన ఎద్దుల బండి సాయంతో ఆ ఉత్సవ విగ్రహ మూర్తిని దిన్నెపాడుకు తరలించినట్లు పూర్వీకుల సమాచారం. అనంతరం పేరం బుడ్డారెడ్డి గంగమ్మ దేవత కు గర్భగుడిని నిర్మించగా రాయరం రెడ్లు అసంపూర్తిగా ఉన్న గుడిని నిర్మించి పూర్తి చేశారు. గుడి నిర్మాణానంతరం గంగమ్మ దేవతకి బుడ్డారెడ్డి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తుండగా వారి కుటుంబ సభ్యులు కొద్ది రోజుల్లోనే అనారోగ్యం పాలయ్యారు. దీంతో విచారం వ్యక్తం చేస్తున్న బుడ్డా రెడ్డికి కలలో గంగమ్మ దేవత ప్రత్యక్షమై నా ఉనికిని తెలియజేసిన చెల్లు వంశస్తులకు పూజాది బాధ్యతలు అప్పగించమని, ప్రతి ఏడాది మాఘమాసం శుద్ధ పాడ్యమి నాటి నుండి పాల్గున మాసం, శుద్ధ పాడ్యమి వరకు జాతర కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా తెలియజేసినట్లు సమాచారం. గంగమ్మ దేవత ఆజ్ఞానుసారం బుడ్డారెడ్డి చెల్లు వంశస్తులను పిలిపించి పూజాది బాధ్యతలను అప్పగించి అప్పటినుండి జాతరను ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరిపించడం ఆనవాయితీగా మారింది. 18వ శతాబ్దం చివరి కాలంలో కడపను పరిపాలిస్తున్న నవాబులు కూడా గంగమ్మ దేవత శక్తిని గ్రహించి నిత్యం పూజాది కార్యక్రమాలు నిర్వహించడానికి అర్చకులకు 34 ఎకరాల భూములను మాన్యంగా కేటాయించారు.

**గంగమ్మ జాతరకు వచ్చే మార్గాలు:** గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి భక్తులు చేరుకోవడానికి రోడ్డు మార్గం ద్వారా మూడు రహదారుల్లో భక్తులు రావచ్చు. కడప నుంచి రామాపురం ద్వారా జాతరకు చేరుకోవచ్చు. రాయచోటి– కడప జాతీయ రహదారిలో ఉన్న చిట్లూరుకు పడమర వైపు నుండి జాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లె – రాయచోటి మార్గంలోని మద్దిచెట్టు నుండి తూర్పు వైపున ఉండే రోడ్డు నుండి జాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లెలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణం ఎదురుగా ఉన్న రోడ్డు నుండి గద్దగుండ్లరాచపల్లి,ఈడిగపల్లె, చౌటపల్లి మార్గాల ద్వారా గంగమ్మ జాతరకు భక్తులు చేరుకోవచ్చు.

**తిరుణాల కార్యక్రమాలు:** ఈనెల 17న మంగళవారం చాగలగుట్టపల్లె లో అమ్మవారి జాగారం. 18న బుధవారం నిండు తిరుణాల అమ్మవారికి సిద్దుల పూజ, శిడిమాను తిరగడం, సర్వదర్శనం, బోనాలు, చాందిని బండ్లు, అమ్మ వారి ఊరేగింపు జరుగును. 19న గురువారం మైల తిరుణాల ఊరేగింపుతో గంగ స్నానాలతో, అభిషేకముతో తిరుణాల ముగింపబడును.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** 18న రాత్రి చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. యావన్మంది భక్తులు అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.

### భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం
### సోడి వెంకటేశ్వర్లు గంగమ్మ ఆలయ చైర్మన్ లక్కిరెడ్డిపల్లి మండలం. అన్నమయ్య జిల్లా.

ఈనెల 18, 19 న జరిగే శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాము. దాతల సహకారంతో భక్తులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిల్లు అందజేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నాము. మహిళలకు అదనపు స్నానపు గదులు,భక్తులకు మరుగుదొడ్లు ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. జాతరలో ఎక్కడికక్కడ తాత్కాలిక రోడ్లను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాము. ఆలయ ప్రాకార మండపంతో పాటు గాలిగోపురం ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా రూపొందించేందుకు ప్రత్యేక అలంకరణ చేస్తున్నాము. ఈ ఏడాది టోల్ గేట్లు వసూలు చేయకుండా జాతరకు వచ్చే దుకాణదారులు కు ఇబ్బందులు లేకుండా చేయగలిగాము.



### విఐపి పాసులను రద్దుచేసి రూ. 300 టికెట్లను తీసుకొచ్చాము
### శ్రీనివాసులు ఆలయ ప్రత్యేక అధికారి,అనంతపురం గంగమ్మ ఆలయం, అన్నమయ్య జిల్లా

ఈ ఏడాది విఐపి పాసులను రద్దుచేసి వాటి స్థానంలో రూ.300 టికెట్ లను తీసుకొచ్చాము.రూ. 100 టికెట్ లతో పాటు రూ. 10 టికెట్ లు, ఉచిత దర్శనాన్ని కూడా భక్తులకు కల్పించే ఏర్పాట్లు చేశాము. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లను ఏర్పాటు చేసి చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరిగింది.





## జరికోనను సందర్శించిన పీలేరు ఆర్డీవో, డిఎస్పి.

కలకడ మేజర్ న్యూస్ : పీలేరు రెవెన్యూ డివిజినల్ అధికారి శ్రీనివాస్ సబ్ డివిజినల్ పోలీసు అధికారి కృష్ణ మోహన్ రయచోటి వారు అన్నమయ్య జిల్లా, కలకడ మండల కేంద్రం నందు వెలసిన శ్రీ కామాక్షి సహిత సిద్దేశ్వర స్వామి వారి ఆలయాన్ని మరియు ఝరి కోనను సందర్శించి శ్రీ కామాక్షి సహిత సిద్దేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పై అందరూ మండల అధికారులతో ,ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవలు,జరికోనకు సంబంధించిన ఏర్పాట్ల పైన కలకడ మండల మండల రెవెన్యూ అధికారి మహేశ్వరి బాయ్, కె వి పల్లి రెవెన్యూ అధికారి నరేంద్ర కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న లకు ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా, వేలాది సంఖ్యలో పాల్గొనేటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలకడ సబ్ ఇన్స్పెక్టర్, కెవిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మొదలగు అధికారులు ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లె కొండేశ్వర స్వామి సన్నిధిలో సౌకర్యాలను పరిశీలించిన రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్



గోపవరం మేజర్ న్యూస్య : గోపవరం మండలంలోని శ్రీ మల్లంకొండేశ్వర స్వామిగుడి నందు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారు ఏపీఐఐసి డైరెక్టర్ వద్ది బోయిన ప్రసాద్ రెడ్డి గారు గారు ఆర్టీసీ డిఎం నిరంజన్ రెడ్డి గారు రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ ఫారెస్ట్ శాఖ ముఖ్య అధికారులు ఏర్పాట్లపై పర్యవేక్షిస్తున్నారు శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని బద్వేల్ రెవెన్యూ డివిషనల్ అధికారి చంద్రమోహన్ ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు

## ఘనంగా శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



సిద్ధవటం మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా బెటాలియన్లో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.కమాండెంట్ కె ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమాండెంట్ పి.ఎన్.డి. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దామోదరం సంజీవయ్య ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన మహనీయుడు,సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజాహిత పరిపాలనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన ఆదర్శప్రాయమైన జీవితం, ఉన్నత విలువలు మరియు సేవా స్ఫూర్తి అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు, ఆరైలు, ఆర్ఎస్ ఐలు, ఏ.ఆర్ ఎస్ ఐ లు , యస్సీటిపిసియస్ పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి శివాలయాలు ముస్తాబు



దువ్వూరు, మేజర్ న్యూస్ :ఉమామహేశ్వరుని దర్శనం,సర్వపాప హరణం: ప్రకృతి సోయగాల నడుమ వెలసిన శైవక్షేత్రం. మహిమాన్వితమైన ఉమామహేశ్వర ఆలయం శివాలయం. మమహాశివరాత్రి, కార్తీక మాసం, శ్రావణ మాసం, పౌర్ణమి, అమావాస్య రోజుల్లో ప్రత్యేక పూజలు శివాలయాలయంలలో నిర్వహిస్తారు. శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని పాత దువ్వూరు, ఇడమడక, కాన గూడూరు, నీలాపురం సమీపంలో వెలసిన కోన రాయుడు స్వామి , గొల్లపల్లె , గుడిపాడు, చింతకుంట, పుల్లారెడ్డిపేట , గోపులాపురం క్రాస్ రోడ్డు ప్రొద్దుటూరు రోడ్డు లో గుండాల ఈశ్వర స్వామి తదితర శివాలయాలలు శివరాత్రి పండుగ సందర్భంగా ముస్తాబు చేశారు. ఈ శివాలయాలలో ఉదయం నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామాల భక్తులు తెలిపారు.దువ్వూరు మండలం నుంచి మహానంది, శ్రీశైలం, పోలతల క్షేత్రం, భైరవకొండయ్య స్వామి , లంకమల తదితర శివాలయ క్షేత్రాలకు భక్తులు తరలి వెళ్లారు. నేడు ఆదివారం శివరాత్రి ఉన్న సందర్భంగా రాత్రి జాగరణ భక్తుల కోసం కోలాటం, కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. శివరాత్రి రోజున స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించనున్నారు.

## శుభకార్య వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి.

పెద్ద తిప్ప సముద్రం,మేజర్ న్యూస్.: పెద్దతిప్ప సముద్రం మండలం కమ్మ చెరువు గ్రామపంచాయతీ మరగనిపల్లి గ్రామంలో జరిగే శు భకార్యానికి తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్ద రెడ్డి ద్వారకనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో శుభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేయడంతో వైసీపీ శ్రేణులు.మహిళలు ఆయనకు హారతిలిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా పలకరించారు. అదేవిధంగా వైయస్సార్సీపి నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే వారితో కలిసి కొంతసేపు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ జి మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున. మద్దయ్యగారి పల్లి హరి ప్రసాద్. బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి. వైసిపి యువ నాయకులు చరణ్. పులికల్లు రాజశేఖర్. అగ్రహారం శివశంకర. ఓబులేసు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో భాగవత సప్తాహం ముగింపు



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో మాఘమాసం సందర్భంగా నిర్వహించిన భాగవత సప్తాహ పఠనం శనివారం విజయవంతంగా ముగిసింది. పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో, దాతల సహకారంతో ఏడు రోజుల పాటు భక్తి పరవశంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.చివరి రోజు మంత్రపుష్పంతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళలు కలశ ప్రదర్శన చేపట్టి భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం భాగవత పండితులను నిర్వాహకులు ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు.ఏడు రోజులపాటు భక్తులకు అల్పాహారం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాతలకు సమాజ పాలకవర్గం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిన్న శివారెడ్డి, సలహాదారులు ఆర్. నారాయణరెడ్డి, గంగిరెడ్డి, బి. నారాయణరెడ్డి, రంగనాథ్, మీడియా కోఆర్డినేటర్ యాగంటి బాలకృష్ణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మై టిడిపి యాప్ కార్యక్రమం

### - టిడిపి రాజంపేటదపార్లమెంటరీ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి



సిద్ధవటం మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో టక్కోలి కడపయపల్లి మాచుపల్లి లింగంపల్లి కడప వంటి గ్రామాలలో ఉన్న మెయిన్ సెంటర్లలో మై టిడిపి యాప్ బ్యానర్ ని ఉంచి ప్రజలకు టిడిపి పార్టీ యాప్ ను ఉంచి ఆటో డ్రైవర్లకు,పార్టీ అభిమానులకు మై టిడిపి యాపు యొక్క విశేషాలను, యాప్ ఎలా ఉపయోగించాలో విధివిధానాలను తెలియజేసిన రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు అండ్లూరి నాగముని రెడ్డి గారు. ప్రతి ఒక్కరూ మై టిడిపి యాప్ ను వినియోగిస్తూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టిడిపి కార్యకర్తలకు ఆయన తెలియజేశారు. అదేవిధంగా ప్రజలందరూ మై టిడిపి ఆప్ ను ఉపయోగించి ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను ముందుగానే తెలుసుకునే విధంగా ఈ యాప్ ఉంటుందని ప్రతి ఒక్కరూ సులభంగా వినియోగించుకునే విధంగా ఈ యాప్ రూపకల్పన జరిగిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. నాగముని రెడ్డి గారితో పాటు టిడిపి నాయకులు బాల్రెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, శంకర, ఓబయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## ఫ్యానుకు ఉరి వేసుకొని విద్యార్థి మృతి...



కలసపాడు మేజర్ న్యూస్ మండలంలోని పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాచకొండ చిన్న గురయ్యా తల్లి గురమ్మ కుమారుడు రాచకొండ గురు తేజ17 సంవత్సరాలు పదవ తరగతి స్థానిక కలసపాడు లోని ఎస్కే హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్నాడు ఇతనికి గత కొన్ని సంవత్సరాల నుంచి చర్మవ్యాధి కారణంగా ఆసుపత్రులలో చూపించినను తగ్గకపోవడంతో, చదువు పైన కూడా శ్రద్ధ చూపకపోవడంతో పదవ తరగతి పరీక్షలు సరిగా చదవలేక శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత చదువుకోవడానికి ఒక రూము లోకి వెళ్లి చర్మవ్యాధికి మందు పూసుకుని చదువుకుంటానని అతని తల్లికి చెప్పి సుమారు 10 గంటల సమయంలో తన తల్లి చూడగా రూములో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని ఉన్నాడు వాళ్ళ అమ్మ చుట్టుపక్కల వాళ్లను పిలిచి వారి సహాయంతో కిందికి దించి కలసపాడులోని ఆర్ఎంపీ డాక్టర్ శ్రీను వద్ద చూపించగా అప్పటికే గురుతేజ చనిపోయినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై కలసపాడు పోలీసులు శివశంకర్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి బాడీని తరలించారు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు చావుకు ఎటువంటి కారణాలు లేవని మృతుని తల్లి గుర్రమ్మ పోలీసులకు తెలిపింది .

CHANGE OF SURNAME

I, MURAD SAB GARY SAMREEN (OLD NAME), D/O. SHAIK KHADER BASHA, R/O. D.NO. 3/143, TANGUTURU, NANDALUR (M), YSR KADAPA (DT), A.P.,HERE BY DECLARE THAT I HAVE CHANGED MY SURNAME AS SHAIK SAMREEN (NEW NAME)

CHANGE OF SURNAME

I, MURADSAB GARY SHAJIDA BEGUM (OLD NAME), W/O. SHAIK KHADER BASHA, R/O. D.NO. 3/143, TANGUTURU, NANDALUR (M), YSR KADAPA (DT), A.P.,HERE BY DECLARE THAT I HAVE CHANGED MY SURNAME AS SHAIK SHAJIDA BEGUM (NEW NAME)

CHANGE OF SURNAME

I, MURADSAB GARY KHADER BASHA (OLD NAME), S/O. LATE SHAIK MOHAMMAD GHOUSE, R/O. D.NO. 3/143, TANGUTURU, NANDALUR (M), YSR KADAPA (DT), A.P.,HERE BY DECLARE THAT I HAVE CHANGED MY SURNAME AS SHAIK KHADER BASHA (NEW NAME)

# పుష్పగిరిలో సముద్ర గర్వభంగం కుడ్యశిల్పం విశేషం

■ రామసేతు ఘట్టాన్ని ఆవిష్కరించిన శిల్పకళా వైభవం ■ పుష్పగిరి ఆలయంలో నాటి శిల్పుల మేధస్సుకు అద్దం పట్టిన అరుదైన శిల్పం



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని పుష్పగిరి క్షేత్రంలో ఉన్న పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం గోడపై చెక్కబడిన అరుదైన కుడ్యశిల్పం భక్తులను కళాప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోందని చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు, ఈ సందర్భంగా శనివారం మీడియాతో రమేష్ మాట్లాడుతూ ఈ శిల్పం రామాయణంలోని సముద్ర గర్వభంగ ఘట్టాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తోందని తెలిపారు, అలీడాసనంలో నిలబడి విల్లు బాణంతో సిద్ధంగా ఉన్న శ్రీరాముడు రూపం అత్యంత శక్తివంతంగా చెక్కబడిందన్నారు, పైభాగంలో వానరులు రాళ్లు మోస్తూ సేతు నిర్మాణాన్ని సూచించే విధంగా కనిపిస్తుండగా కింద మకరంపై సముద్రుడు తన ధర్మపత్నితో కలిసి అంజలి ముద్రలో శరణు కోరుతున్న తీరు స్పష్టంగా దర్శనమిస్తోంది, రాముడు సముద్రుని దారి ఇవ్వమని ప్రార్థించినప్పటికీ స్పందన లేక పోవడంతో బ్రహ్మాస్త్రాన్ని సంధించేందుకు సిద్ధమైన ఘట్టాన్ని శిల్పి అత్యంత సున్నితంగా ఆవిష్కరించారని తెలిపారు, రాముడి తలపై కిరీ టం మెడలో హారాలు చేతులకు కేయూరాలు ముంజేతి వలయాలు కాళ్లకు కంకణాలు నడుము నుంచి మోకాళ్ల వరకు పట్టు వస్త్రాలు వాటిపై చెక్కిన ఆకృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తు న్నాయి ముఖ్యంగా రాముడి మెడ నుంచి తొడల వరకు వేలాడే పొడవాటి హారం శరీర కదలికలకు అనుగుణంగా వంగిన తీరు శిల్పి శరీర ధర్మశాస్త్ర పరిజ్ఞానాన్ని తెలియజేస్తోందని, యుద్ధ సమయంలో సాధారణంగా చిన్న హారాలు ఉండగా ఇక్కడ పొడవాటి హారం చెక్కడం ద్వారా రాముడి దైవత్వాన్ని ప్రతిబింబించినట్లు భావించవచ్చని పేర్కొన్నారు, ఈ కుడ్యశిల్పం నాటి శిల్పుల కళా నైపుణ్యానికి పురాతన గాథలను రాతిపై చెక్కిన అద్భుత కావ్యరూపానికి చిరస్మరణీయ నిదర్శనంగా నిలుస్తోందని వివరించారు..

## విలువిద్యలో ఆల్ ఇండియా ఇంటర్ స్థాయి టోర్నమెంట్‌లో ప్రతిభ చాటిన యశ్వంత్ రెడ్డి

యశ్వంత్ రెడ్డికి మెడల్, సర్టిఫికెట్ సత్కారం

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** విలువిద్యలో ఆల్ ఇండియా ఇంటర్ స్థాయి టోర్నమెంట్‌లో చెన్నూరు మండలం బుడ్డాయిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఆవుల యశ్వంత్ రెడ్డి ప్రతిభ చాటారు. కలకత్తాలో జనవరి 26వ తేదీన నిర్వహించిన జాతీయ స్థాయి విలువిద్య పోటీల్లో పాల్గొన్న ఆయన రెండవ స్థానంలో నిలిచి మెడల్ మరియు సర్టిఫికెట్ సాధించారు. బుడ్డాయిపల్లి గ్రామానికి చెందిన ఆవుల వీరభద్ర రెడ్డి సుజాత దంపతుల కుమారుడైన యశ్వంత్ రెడ్డి, నాలుగో తరగతి నుంచి పదవ తరగతి వరకు కడప నగరంలోని రిమ్స్ సమీపంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేశారు. ప్రస్తుతం ఆయన కడపలోని శ్రీహరి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. స్పోర్ట్స్ స్కూల్‌లో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు కె. కలం కొండరాజు వద్ద విలువిద్యలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ, “మంచి ప్లేయర్‌గా ఎదగడమే నా లక్ష్యం” అని తెలి పారు.




జాతీయ స్థాయిలో విలువిద్యలో ప్రతిభ చూపి మెడల్ సాధించినందుకు యశ్వంత్ రెడ్డి తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్పోర్ట్స్ స్కూల్‌ఉపాధ్యాయులుహర్షం వ్యక్తం చేశారు.

## మొదటి సంవత్సరం నుండి ప్లేస్‌మెంట్ ప్రణాళికలు రచించుకోవాలి

– మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులకి అతిథి ఉపన్యాసం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం వారు మిట్స్ ఐ.ఎస్.టి.ఈ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంవిద్యార్థుల కోసం ప్లేస్‌మెంట్ ఎక్సలెన్స్ కోసం ముందస్తు ప్రణాళికా వ్యూహాలు అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన రాంపెక్స్ టెక్నాలజీస్,టెక్నికల్ ట్రైనర్ – హెడ్ ఏ.ఎమ్ విగ్నేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లేస్‌మెంట్ ప్రణాళికలు మొదటి సంవత్సరం నుంచే ప్రారంభించడం ఎంత ముఖ్యమో వివరిస్తూ,కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం,సమస్య పరిష్కార సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం,రెజ్యూమే తయారీ విధానం,మాక్ ఇంటర్వ్యూల ప్రాధాన్యం,గ్రూప్ డిస్కషన్‌లో ఆత్మవిశ్వాసంతో పాల్గొనడం వంటి విషయాలను విద్యార్థులకువివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం,ఆన్‌లైన్ కోర్సులు మరియు సర్టిఫికేషన్ల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవడం,నెట్‌వర్కింగ్ ప్రాధాన్యం వంటి అంశాలపై స్పష్టతనిచ్చారు. క్రియేటివ్‌గా ఆలోచిం చడం,ఇతరుల భావాలను అర్థం చేసుకోగలగడం ,స్థిరంగా నిర్ణయాలపై నిలబడటం లాంటివి మన వ్యక్తిత్వాన్ని మరింత ధృడంగా మారుస్తాయని,సక్సెస్ ఎక్కువ కాలం నిలవడానికి ఇవి చాలా ముఖ్యమన్నారు. వాస్తవ ప్రపంచ ప్లేస్‌మెంట్ వ్యూహాలు కెరీర్ విజయానికి కీలకమైనవని,విద్యార్థులకుఆచరణాత్మక అనుభవం ,నైపుణ్య అభివృద్ధి విలువైన పరిశ్రమ సంబంధాలు పెంపొందించుకోవాలన్నారు. ఇంటర్వ్యూలో బాడీ లాంగ్వేజ్ కూడా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి,అసిస్టెంట్-డీన్ డాక్టర్ కే.చంద్రమోహన్, కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్.సుధాకర్,డాక్టర్ జి.అరుణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



## 70 కోట్ల నిధులతో యునాని మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి సత్యకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు

బీజేపీ కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం సారధ్యంలో దాదాపు 70 కోట్ల నిధులు వేచించి యునాని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ కి బీజేపీ కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆయన ఈ సందర్భంగా మాటాడుతూ మంత్రిసత్యకుమార్ ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గానికి ఇంతటి భారీ ప్రాజెక్టును మంజూరుచేయించడంకడపజిల్లాప్రజలకుశుభపరిణామం అన్నారు. మాట ఇచ్చి మడమ తిప్పని నైజం కలిగిన అమాత్యులు మంత్రి సత్య కుమార్ ఈ మెడికల్ కాలేజీ రాకతో ప్రొద్దుటూరు పట్టణం ముఖచిత్రం మారనుంది ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. పేదప్రజలఆరోగ్యంపట్ల, నియోజకవర్గ అభివృద్ధి చెందే దిశగా మంత్రి సత్య కుమార్‌కి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనంఅని పేర్కొన్నారు. కూటమిప్రభుత్వంలోపేదలకు మెరుగైన వైద్య చికిత్సలకొరకు సులభతరంగా చికిత్సలు అందించే విధానాన్ని అందుబాటులో వచ్చే విధంగా ఎంతో కృషి చేశార న్నారు. పేద ప్రజలకు మెరుగైన ఉచితవైద్యాన్నిఅందించే ఘనత ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ సారధ్యంలో నిర్వహించడం పట్ల బిజెపిపార్టీతరపున మేముఎంతోగర్వంగా చెప్పుకుంటున్నామనిఆయనఈ సందర్భంగా కొనియాడారు.



## లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

డిఇ గంగాధరం



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మల్లయ్య కొండ లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కొండ కింద 25 కేవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ(ఎస్‌పిడిసిఎల్) డిఈ గంగాధరం తెలిపారు. శనివారం 25 కె.వి ట్రాన్స్ఫార్మర్ను ఎస్ ఈ సోమశేఖర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి డి.ఈ గంగాధరంతో పాటు విద్యుత్ అధికారులు,సిబ్బంది చూపిన చొరవ అభినందనీయమని ప్రశంసించారు. మహాశివరాత్రి సందర్భంగా విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిరంతర విద్యుత్తు ఏర్పాట్ల పై అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం మల్లయ్య కొండ మహాశివుని దర్శించుకుని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యుత్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆయన వెంట ఏడి గోవిందరెడ్డి, ఏఈలు చంద్రమౌళి, సురేంద్ర, శేషు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లైన్మెన్ శంకర, నాగేంద్ర, ఇంతియాజ్, నాగేంద్రబాబు, ఆయాజ్, కాలేశా, శేషు, నవాజ్, రమేష్, సురేష్, రాజశేఖర్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## నకిలీ ఈ – చలానా లింకులతో అప్రమత్తంగా ఉండాలి

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి జారీ చేసే ఈ-చలానాల చెల్లింపుల విష యంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కొంతమంది సైబర్ నేరగాళ్లు పోలీసుల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు,నకిలీ పేమెంట్ లింకులను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎప్పుడూ కూడా నేరుగా మీ మొబైల్‌కు పేమెంట్ లింకులను లేదా మొబైల్ అప్లికేషన్ ఫైల్స్ (ఏపీకె ఫైల్స్) పంపదని గుర్తుంచుకోవాలి. మీ వాహనంపై ఉన్న చలానాలను తనిఖీ చేయడానికి లేదా చెల్లించడానికి కేవలం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ను మాత్రమే ఉపయోగించాలన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని, ఏదైనా అనుమానాస్పద లింకులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. జిల్లాలోని అందరి పోలీసు అధికారులకు ఈ విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొని రెడ్డి విజయమ్మ విజయవాడలోని దుర్గ మల్లేశ్వరస్వామి దేవస్థానాన్నిలోని దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యేవిజయమ్మకు దేవస్థానం సిబంద్ది స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో వేద పండితులు మంత్రాచార్యులు నడుమప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులుతీర్థ, ప్రసాదాలు, దుర్గమ్మా ఫోటోనుఅందజేసారు. ఆమె వెంట అమ్మవారిని దర్శించుకున్న అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి సాధన కారి రంతు స్టేట్ డైరెక్టర్ బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి పోకల మల్లేశ్వర్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఏవో టీఎన్ఎఫ్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి పర్వదినానికి ముస్తాబైన శివాలయాలు





### విద్యుత్ కాంతులతో ఆకర్షణీయంగా ఆలయ గోపురాలు

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నూరు మండల వ్యాప్తంగా శివాలయాలు భక్తిశ్రద్ధలతో ముస్తాబయ్యాయి.ఆలయాల్లో చలువ పందిర్లు ఏర్పాటు చేసి,గోపురాలు విద్యుత్ దీపాలు, కాంతులతో ఆకర్షణీయంగా వెలిగిపోతున్నాయి.మండలంలోని శివాలపల్లి పరిధిలో పుష్పగిరి రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన వెలసిన పురాతన కాశీ విశ్వనాథ విశాలాక్షి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకక్యూ లైన్లు ఏర్పాటు చేశారు.చెన్నూరు పెన్నా నది తీరంలో వెలసిన శ్రీ పార్వతి శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.చెన్నూరు బ్రాహ్మణ వీధిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ పరమేశ్వరుడుస్ఫటికలింగానికిప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే చెన్నూరు ట్రంక్ రోడ్డులో ఉన్న పురాతన శ్రీ లలితాంబిక శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. కొండపేటలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయం, బలసింగాయపల్లి లంకమల్ల అడవి ప్రాంతంలోని కైలాసగిరి కోనలో వెలసిన శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం,అలాగే లంకమల్ల అడవి ప్రాంతంలోని శ్రీ దేవరకోన మల్లేశ్వర స్వామి ఆలయంలలో మహాశివరాత్రి మహోత్స వాలునిర్వహిస్తున్నారు.ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని పురాతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం, రామనపల్లి గ్రామంలోని పురాతన శివాలయం, ఓబులంపల్లి, కుక్కరాయపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో కూడా మహాశివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.అలాగే శివాలపల్లి గ్రామ సమీపంలోని జింకల వంక ప్రక్కన జన్మి జయుడు కాలానికి చెందినపురాతన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయం (ఉరుకుంద ఈరన్న స్వామి) నూతన ఆలయంలోమహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారికి 101 బిందెలతో గంగాజలాభిషేకం, మట్టి కుండతో జలాభిషేకం నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు చేస్తున్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు దాతల సహకారంతో అనేక శివాలయాల్లో కళ్యాణోత్సవాలు,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# వివిధ రంగాలకు, వర్గాలకు రాష్ట్ర బడ్జెట్ నిరాశ

### - కాంగ్రెస్ సీనియర్ నేత డా.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వివిధ రంగాలకు, వర్గాలకు రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ కల్పించిందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, ఆడబిడ్డలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమని, దీంట్లో నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకు పెన్షన్ లు చాలా ప్రభావితం చేశాయన్నారు. వీటిని బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించినట్లు వెల్లడించారు.రాష్ట్రంలో60-70శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారని, బడ్జెట్‌లోవ్యవసాయరంగానికిసింహభాగంకేటాయించాలని డిమాండ్ చేశారు. కానీ దురదృష్టవశాత్తు 2026-27 ఆర్థిక ఏడాదికి మొత్తం బడ్జెట్ రూ. 3,32,205 కోట్ల కాగా దీనిలో వ్యవసాయ రంగానికి పిల్లికి భిక్షం వేసినట్లు కేవలం రూ.11745 కోట్లు మాత్రమే కేటాయించారని మండిపడ్డారు.

# పేదలకు పంపిణీ చేసిన స్థలాలలో నిర్మాణాలు తొలగించడం అత్యంత దుర్మార్గం

### ఎమ్మెల్సీ గోవిందరెడ్డి - ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లి గ్రామ పొలంలో గత 20 సంవత్సరాల కిందట కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నివాస స్థలాలను కొంతమంది కూటమి నాయకులు లబ్ధి పొందాలని స్వార్థముతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాలలో వారి సోమత మేరకు నిర్మాణాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిన విషయమే అని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి , వైసిపి ఎమ్మెల్యే డాక్టర్‌సుధా సంయుక్తంగాతెలిపారు. శనివారం పేదలకుపంపిణీచేసిన నిర్మాణాల తొలగించిన సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తూ కూటమి నాయకుల స్వార్థం కోసంబద్వేలు మండలం గుంతపల్లె గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్ 958/2 లో పేదల స్థలాలను నిర్మాణాలను తొలగించడం అత్యంతదుర్మార్గమని వారి సందర్భంగా తెలిపారు. పేదలు రెక్కలు ముక్కలు చేసుకొని అప్పులు చేసి ఎలాంటి వసతులు లేకపోయినప్పటికీ నిర్మాణాలు కూల్చి వేయడంతో తమ స్థలాల దగ్గరే నిరసన వ్యక్తంచేస్తున్న బాధితులను పరామర్శించి స్థలాలకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే వైసీపీ నాయకులు బాధితులకు మా వంతు అండ ఉంటుందని భరోసా కల్పించారు అనంతరం ఈ సమస్యను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ను సంప్రదించి సహాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాధ్యత కుటుంబాలు పాల్గొన్నారు.

# ఇందన పొదుపుపై అందరూ అవగాహన పెంచుకోవాలి

### - జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ సూచనలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఇంధన పొదుపుపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం హెచ్.పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ఆధ్వర్యంలో స్థానిక తాజ్ హోటల్ ఎదురుగా గల పెట్రోల్ బంక్ నందు గ్యాస్ డెలివరీ సిబ్బందికి ఫైర్ సేఫ్టీ,ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఆరు హెచ్.పి గ్యాస్ డీలర్ల ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమానికి సేల్స్ మేనేజర్ సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు.ప్రజలకు ఎంతో అవసరమైన గ్యాస్,పెట్రోలు,డీజిల్ ఇంధనాల ఆవశ్యకత,వాటి పొదుపు తదితర అంశాలపై డిఎఫ్ఓ అవగాహనకల్పించారు.అనంతరంవాకథాన్‌ర్యాలీని జెండాను ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలోఅగ్నిమాపకఅధికారిశివప్ప,మదనపల్లి శ్రీవెంకటేశ్వరఎంటర్ప్రైజెస్,తిరుమల గ్యాస్ ఏజెన్సీ,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర గ్యాస్ ఏజెన్సీ రామసముద్రం,నీతూ ఎల్పీజీ నీడ్స్ కురబలకోట,శ్రీలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ తంబల్లపల్లి,సంఘమిత్రగ్యాస్ ఏజెన్సీ వాల్మీకిపురంల సిబ్బంది,డీలర్లు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నిత్యపూజ స్వామి మహోత్సవాలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు



### రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీ శ్రీ నిత్యపూజ స్వామిని దర్శించుకునే భక్తుల కోసం పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే తెలిపారు. సిద్దవటం పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం నిత్యపూజయ్య స్వామి ఉత్సవాలకు పోలీస్ బందోబస్తును ఏఎస్పీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిత్యపూజస్వామికొనలోజరిగే మహాశివరాత్రి మహోత్సవాలకు పొద్దుటూరు, పులివెందుల, రాజంపేట సబ్ డివిజన్ లతో పాటుగా కడప డిటిసీ, ఏఆర్, కమ్యూనికేషన్ నుంచి 267 మంది పోలీసులతోబందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. బందోబస్తుకు 5 మంది సీఐ, 10 మంది ఎస్సై లు, 13 మంది ఏఎస్సై లు, 30 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 80 మంది పోలీస్ కానిస్టేబుల్లు, 23 మంది హోం గార్డులు, 14 మంది మహిళా పోలీసులు, 70 మంది డిటీసీ నుంచి ట్రైనింగ్ పోలీసులు, 21 మంది స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొనడం జరుగుతుందన్నారు. పంచలింగాల నుంచి నిత్యపూజ స్వామి ఆలయం వరకు కమ్యూనికేషన్ ఉండదని అక్కడున్న పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. భక్తుల పట్ల చాలాఓపికతోవ్యవహరించి వారికి దర్శన భాగ్యాన్ని కల్పించాలన్నారు. సిబ్బంది ఎక్కువ ఉన్న చోట సమయాన్ని బట్టి ఒక్కొక్కరూ సేద తీర్చుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ నరసింహ రాజు, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఈదుర్ బాషా, వేంపల్లి సీఐ నరసింహులు, మరికొందరు సీఐ లు,సిద్దవటం ఎస్సై హారిక పలువురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు సంస్థలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

### ఉదయ్ మోహన్ రెడ్డి,భాగ్యలక్ష్మిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో శనివారం మహాశివరాత్రి ఉత్సవం ఎంతో అట్టహాసంగా,వెలుగు సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.శివలింగాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించి, పూలతో చక్కగా అలంకరించారు.వెలుగు సిబ్బంది మంత్రాలు ఆలపించగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి హారతులందించారు.దేవుడికి నైవేద్యం అర్పించి పిల్లలకు,చిన్నారులకు ప్రసాదాన్ని కన్వీనర్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా పంచిపెట్టారు.చిన్నారులు,వృద్ధులు భక్తిశ్రద్దలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో వెలుగు సిబ్బంది,ఇతరులు కలసి కులమతాలకతీతంగా శివరాత్రి వేడుకలో పాల్గొన్నారు.శివరాత్రి విశిష్టతను కన్వీనర్‌భాగ్యలక్ష్మీ అందరికీ వివరించారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,వెలుగు సిబ్బంది,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# అంజుమన్ భూములను సందర్శించాలని షర్మిలకు సలావుద్దీన్ వినతి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** గుంటూరు అంజుమన్ ఇస్లామియా భూములు మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకాని గ్రామంలోని 71.57 ఎకరాల వక్ఫ్ భూమిని ఐటీ పార్కు నిర్మాణం పేరుతోడీ-నోటిఫికేషన్‌చేశారనిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. సదరు డీ- నోటిఫికేషన్ రద్దు చేసేలా జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ఆమెకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్య వక్ఫ్ చట్టం 1995 కి విరుద్ధంగా ఉందన్నారు.ముస్లిం మైనారిటీ సమాజానికి చెందిన ధార్మిక ,సామాజిక హక్కులను తీవ్రంగా దెబ్బ తీసేదిగా ఉందని తెలిపారు.వక్ఫ్ భూములు దైవ సంబంధిత, విద్యా, సంక్షేమ కార్యక్రమాల కోసంమాత్రమేవినియోగించవలసినవిగా చట్టబద్ధమైన రక్షణ పొందుతున్నాయని చెప్పారు. అలాంటి పవిత్రమైన వక్ఫ్ ఆస్తులను వాణిజ్య అవసరాల కోసం డీ-నోటిఫికేషన్ చేయడం అన్యాయమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తాము గట్టిగా విశ్వసిస్తున్నామన్నారు. తమరు ఈ ప్రాంతంలో పర్యటించి మైనారిటీ హక్కుల పరిరక్షణకు, వక్ఫ్ ఆస్తుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించి ముస్లిం లకు న్యాయం చేయాలని కోరారు.రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావలని కోరారు

## శివరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠంలో మహాశివరాత్రి వేడుకలకు భారీగా ఏర్పాటు చేశారు ఈనెల 14 నుంచి 18 వరకు ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాల కోసం మఠం ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు ఎండ వేడి ఎక్కువగా ఉండటంతో మఠం ప్రాంగణంలోనూ మాడవీధుల్లోనూ చలువ పందిర్లను ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి బ్రహ్మంగారి దర్శనానికి భక్తులు భారీగా వచ్చి జాగారంలో పాల్గొంటారు. శనివారం గోవిందస్వామి ధర్మపతి వీర పాప మాంబ ఆరాధనతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి 15న గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు 16న మోహిని అలంకారంలో స్వామివారి గ్రామోత్సవంతో పాల్గొంటారు 17న మహా ప్రసాద వినియోగం 18న వసంతోత్సవంతో ఈ ఉత్సవాలు ముగిస్తాయని మఠం మేనేజర్ ఈశ్వర చారి తెలిపారు.

## శివాజీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు హై స్కూల్ విద్యార్థులకు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రపై శివాజీ స్ఫూర్తి సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి 130 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. పరీక్ష అనంతరం విద్యార్థులు పుల్వామా దాడిలో అమరులైన జవానులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈనెల19వ తేదీ గురువారం జరగబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి ఉత్సవాలకార్యక్రమంలో భాగంగా వ్యాస రచన పోటీలో ఉత్తమ విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు, గాయకవాడ సుబ్బోజి, బెల్లంకొండ ఫణి రావు ఉండేల శ్రీనివాసులు రెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసులు రెడ్డి, గాయక వాడ వంశి, సెట్టెం సాయి లు తెలిపారు.

## ప్రొద్దుటూరులో ఆయుష్ భవనానికి భూమి పూజ

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 50 లక్షల రూపాయలతో మంజూరైన ఆయుష్ భవనానికి శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, ఆయుష్ విభాగం రాయలసీమ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కుమార్ బాబు, జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ ఆనంద్ బాబు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సహకారంతో కేంద్ర నిధులు 50 లక్షల రూపాయలతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఆయుష్ హాస్పిటల్ మంజూరు కావడం జరిగిందని, గతంలో జిల్లా ఆసుపత్రి నందే ఆయుష్ విభాగం అనేది ఉండేదని, ఇప్పుడు అలోపతి, యునాని, హోమియోపతి, ఆయుర్వేదం వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక భవనం ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయుష్ హాస్పిటల్ ని మంచి సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలియజేశారు.



## దళిత జాతి ముద్దుబిడ్డ దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా నివాళి

### నిస్వార్థ నాయకుడికి ఘన నివాళి కాంగ్రెస్ కార్యాలయంలో జయంతి కార్యక్రమం

పుల్లంపేట మేజర్ న్యూస్: జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లాలోని రైల్వే కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గోసాల దేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగల శాంతయ్య ఆధ్వర్యం వహించారు. నాయకులు మాట్లాడుతూ సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి అని, పేదరికం నుంచి రాజకీయ శిఖరాల వరకు ఎదిగిన మహనీయుడు అని కొనియాడారు. 1942లో బిఏ పూర్తిచేసి 48 రూపాయల జీతంతో గుమాస్తాగా పనిచేసిన ఆయన, తరువాత ఉపాధ్యాయుడిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా సేవలందించినట్లు గుర్తుచేశారు. ఉన్నత పదవులు చేపట్టినా వ్యక్తిగత సంపద కూడబెట్టకుండా నిస్వార్థ జీవితం గడిపారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు



యూత్‌కాంగ్రెస్‌అధ్యక్షుడుబాలమురళీకృష్ణ మాట్లాడుతూ ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీకు ఆయన పేరు పెట్టిన విషయాన్నిగుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిగమాల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తూరు అనిల్ కుమార్, నాయకులు పార్థు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలోని రేషన్ వాహనాల టైర్ల దొంగతనం

పుల్లంపేట మేజర్ న్యూస్: పుల్లంపేట మండల ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలో నిలిపిన రేషన్ బియ్యం పంపిణీ వాహనాల టైర్లు విడతల వారీగా దొంగతనానికి గురవుతున్నాయి. ఈ ఘటనలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. కార్యాలయ ప్రాంగణంలోనే



భద్రత లేకపోవడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఇలా కొనసాగితే వాహనాలనే ఎత్తుకెళ్లే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తూ, ఘటనలపై తక్షణమే విచారణ జరిపి దొంగలను పట్టుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## జిల్లావిలేజ్ సర్వేయర్స్ నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా సి రమేష్ బాబు ఎంపిక

పీలేరు మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరు మండలం జిల్లా విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ( వియస్ఎఎపి)డిస్టిక్ బాడీ శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి ఎం మహేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ డిస్టిక్ బాడీ ఎన్నుకోవడం జరిగింది. అన్నమయ్యజిల్లానూతనకార్యవర్గంలో అధ్యక్షులుగా టీ జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సి రమేష్ బాబు, కార్యదర్శిగా బి విజయ్ కుమార్ నాయక్ , సంయుక్త కార్యదర్శిగా బి గోవర్ధన్ నాయక్, ట్రెజరర్‌గా ఎన్ శ్రీనాథ్, క్రీడా అండ్ సాంస్కృతిక కార్యదర్శిగా కే గోపి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సి







పూర్ణ కుమార్, మహిళా కార్యదర్శిగా పి జె అనిత. లీగల్ అండ్ డిసిప్లినరీ కార్యదర్శిగా ఎస్ బాబు జాన్, వెల్ఫేర్ కార్యదర్శిగా కే కరుణాకర్, కమ్యూనికేషన్ అండ్ ఐటీ కార్యదర్శిగా జి శరత్, సలహాదారుగా హేమనాథరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులు సిరమేష్‌బాబు మాట్లాడుతూ ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా,చేస్తున్నరీసర్వేని, మన పై అధికారులసూచనలమేరకువిజయవంతంగా నిర్వహించాలని, అదేవిధంగా మన న్యాయమైన సమస్యలపై రాష్ట్ర కార్యవర్గంతో కలిసి పనిచేయాలని సూచించారు. నూతన జిల్లాకార్యవర్గ సభ్యులందరికీ కూడా రాష్ట్ర అధ్యక్షులు (యూాూరా) ఎం మధు బాబు వీరందరినీ కూడా అభినందించడం జరిగినది.

## దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్బంగా శనివారం జిల్లా పోలీస్‌కార్యాలయంలో మహనీయుడి చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువుతోపాటు సాహిత్య, సాంస్కృతిక



రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీ లో స్థాపించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డి.ఎస్పీ పి.నాగేశ్వర రావు, ఆర్.ఐలు సోమశేఖర్ నాయక్, శివరాముడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యపూజయ్య స్వామినీ దర్శించుకున్న మేయర్ పాక సురేష్

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని సిద్ధవటం మండలం నిత్య పూజ కోన లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నిత్య పూజయ్య స్వామి వారిని కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కాలి నడకన దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో శ్రీధర్, అర్చకులు, ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి శాలువతో ఘనంగా సన్మా నించారు. అనంతరంఅపూర్వ ఫ్లవర్ డెకరేషన్స్, కంటా బ్రదర్స్‌ఆధ్వర్యంలోనిర్వహించేఅన్నదాన కార్యక్రమంలో మేయర్ , డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్ లునాయకులుపాల్గొనిఅన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ పాక సురేష్ మాట్లాడుతూ నిత్యపూజ కోన లో మహా శివరాత్రి సందర్భంగా దాదాపుగా 25 సంవ త్సరాలు నుండి అపూర్వఫ్లవర్‌డెకరేషన్స్,కంటా బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం, త్రాగునీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలునిర్వహించడంగొప్ప విషయమన్నారు .భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మూడు రోజులపాటు వేలాదిమంది కి వివిధ రకాల ఆహార పదార్థాలతో రుచికరమైన అల్పా హారం, భోజనం ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం వారి సేవ కార్యక్రమంలోఅంకిత భావాన్నీ తెలియజేస్తుందన్నారు. ఈ లంకమల్ల అడవిలో మూడు రోజులు వేలాదిమందికిఅన్నదానకార్యక్రమం నిర్వహించడం సాధారణ విషయం కాదని అది దైవ అనుగ్రహంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఆ సేవా



కార్యక్రమం నిర్వహిస్తున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు మంచి జరగాలని ఆ శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మేయర్ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేషాచల అడవుల్లో వెలుగులోకి వస్తున్న శ్రీ సిద్ధమల్లేశ్వర స్వామి క్షేత్రం





**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని శేషాచలం కొండల పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక చరిత్రకు నిలయంగా పేరొందాయి. ఈ ప్రాంతంలోనే కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని మద్దిమడుగు గుర్రం గుంపు తాండ సమీపంలో వెలసిన శ్రీ సిద్ధమల్లేశ్వర స్వామి ఆలయం ఒక ప్రాచీన, పవిత్ర క్షేత్రంగా భక్తుల మనసులను ఆకట్టుకుంటోంది. దాదాపు 10 కిలోమీటర్ల అడవి, కొండ మార్గం దాటి చేరుకునే ఈ స్వయంభూ శివాలయం ప్రకృతి మధ్యలో ఆధ్యాత్మిక శాంతిని పంచుతోంది.

**శివాలయాల ఆధ్యాత్మిక మార్గం...** కడప జిల్లాలోని పలు ప్రాచీన శివక్షేత్రాలను కలిపే ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక మార్గం ఉందని స్థానికులు విశ్వసిస్తున్నారు. గువ్వల చెరువు కొండపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ప్రారంభమయ్యే ఈ మార్గం, సుమారు 10 కిలోమీటర్ల ప్రయాణం తరువాత సిద్ధమల్లేశ్వర స్వామి ఆలయానికి తీసుకువెళ్తుంది. అక్కడి నుంచి మరో 10 కిలోమీటర్లు వెళ్తే ప్రసిద్ధి చెందిన పొలతల క్షేత్రం చేరుకుంటారు. అక్కడి నుంచి 10 కిలోమీటర్ల దూరంలో వెయ్యి నూతల కోన ఉండగా, దాదాపు30కిలోమీటర్లదూరంలో ఉన్న సంగమేశ్వర దేవాలయం దర్శనమిస్తుంది. ఈ మార్గం పూర్వకాలంలో మునులు, సిద్ధులు తపస్సు చేసిన పవిత్ర ప్రదేశాల సమాహారంగా భావించబడుతోంది.

**సిద్ధుల తపోభూమి మద్దిమడుగు...** పూర్వకాలంలో మునులు తపస్సు చేయడానికి అనువైన ప్రశాంత ప్రదేశంగా మద్దిమడుగు ప్రాంతాన్ని ఎంచుకున్నారని చెబుతారు. ప్రకృతి సౌందర్యం, ప్రశాంత వాతావరణం, సమృద్ధిగా నీటి వనరులు ఉండటంతో సిద్ధులు ఇక్కడ తపస్సు చేసేవారని విశ్వాసం. అందుకే ఈ ఆలయాన్ని "సిద్ధమల్లేశ్వర ఆలయం"గా పిలుస్తున్నారు. అడవి ప్రాంతం కావడంతో వన్యమృగాల సంచారం ఎక్కువగా ఉండేది. అందువల్ల గతంలో పెద్దలు అక్కడికి వెళ్లేందుకు భయపడేవారు. అయితే కాలక్రమేణా భక్తుల రాక పెరిగింది. ముఖ్యంగా మహాశివరాత్రి సందర్భంగా దాదాపు మూడు వేల మంది భక్తులు హాజరవుతారని అంచనా. కొంతమంది భక్తులు తమ కులదైవంగా భావించి ప్రతి పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**చారిత్రక ఆనవాళ్లు...** ఈ ప్రాంతంలో ఉన్న బావులు, కోనేరులు చారిత్రక ప్రాముఖ్యత కలిగినవని రచయిత, చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం సిద్ధమల్లేశ్వర కోనలో సదాశివరాయల కాలంనాటి బావి కోనేరును వెలుగులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు తూర్పు వైపు కొండపై సిద్ధమల్లేశ్వర దేవాలయం ఉండేదని, ప్రస్తుతం ఆ ఆనవాళ్లు పూర్తిగా కనుమరుగయ్యాయని చెప్పారు. అక్కడ నంది విగ్రహం ఉండేదని, గుప్తనిధుల కోసం దుండగులు దానిని బావిలో పడేశారని విచారం వ్యక్తం చేశారు. అలాగే పురాతన కాలంలో సిద్ధమల్లేశ్వర స్వామి ఆలయం నుంచి సుమారు ఆరు కిలోమీటర్లు ప్రయాణించి భక్తులు పొలతల



క్షేత్రాన్ని దర్శించుకునేవారని ఆయన వివరించారు. కొలుములపల్లి పంచాయతీ లింగారెడ్డి పల్లెకు చెందిన నాగమల్లారెడ్డి అందించిన సమాచారంతో ఈ పరిశోధన సాధ్యమైందని తెలిపారు.

**సహస్ర ఫౌండేషన్ సేవలు...** ఆలయ అభివృద్ధి కోసంలింగారెడ్డి పల్లెకు చెందిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్ నాగమల్లారెడ్డి ప్రతి వారం సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొలను,బావులను శుభ్రపరచడం, పూజలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడు తున్నారు. ఇటీవల నిర్వహిం చిన యువత శ్రమదానం కార్యక్రమంలో 20 మంది యువకులు పాల్గొని ఆలయ పరిసరాల్లోని రెండు కోనేరుల గుంతల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించి శుభ్రపరిచారు.

**అభివృద్ధికి అడ్డంకులు...** అడవి ప్రాంతంలో ఉన్న ఈ క్షేత్రానికి రహదారి సౌకర్యం లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఫారెస్ట్ విభాగం అనుమతులు లేకుండా రోడ్డు నిర్మాణం సాధ్యం కాకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. భక్తులే కాకుండా పాలకులు, ప్రజా ప్రతినిధులు ముందుకు వస్తే ఈ క్షేత్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ప్రకృతి ఒడిలో, చరిత్ర సాక్షిగా, భక్తి పరవశంలో నిలిచిన శ్రీసిద్ధమల్లేశ్వరస్వామి క్షేత్రం భవిష్యత్తులో మరింత గుర్తింపు పొందిప్రముఖఆధ్యాత్మిక కేంద్రంగా అవతరించాలనిభక్తులుఆశాభావంవ్యక్తం చేస్తున్నారు.



# కూటమి నాయకుల సంబరాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గానికి యునాని మెడికల్ కళాశాల 70 కోట్ల రూపాయలతో మంజూరు అయిన నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశానుసారం ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకు కట్ చేసిన కూటమి ప్రభుత్వ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి ప్రొద్దుటూరు మండలం అధ్యక్షుడు పేట చంద్రశేఖర్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీవుల్లా, బీజేపీ కడప జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి, జనసేన సుంకర మురళీ, మంచి శివకుమార్, టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధులు ఘంటసాల వెంకటేశ్వర్లు, చరణ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో రూ 20 కే 3 కేజీల టమోట



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మార్కెట్‌కమిటీ యార్డ్‌లో శనివారం ప్రభుత్వం రైతుల నుంచి గిట్టుబాటు ధరలకు టమోటాలు కొనుగోలు చేసి ప్రొద్దుటూరు ప్రజలకు 3కేజీలు 20 రూపాయలకు అమ్మకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, మార్కెట్ కమిటీ కార్యదర్శి రత్నరాజు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి నేత గుత్తికొండ త్యాగరాజుకి ప్రతిష్టాత్మక డాక్టరేట్

– సామాజిక,రాజకీయ రంగాల్లో సేవలకు లభించిన గౌరవం




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ యుఎస్ఏ వారిచే సామాజిక సేవ,పర్యావరణ పరిరక్షణ,ప్రజా సమస్యలు పరిష్కారం,ఉన్నత విలువల రాజకీయం తదితర అంశాలపై శనివారం మద్రాస్ భారతీయ విద్యాభవన్ చెన్నై నందు యూనివర్సిటీ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మాన్యుల్ ఫార్మర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ తమిళనాడు డాక్టర్ సంపత్ కుమార్,వైస్ ఛాన్సలర్ మాజీ జడ్జి డాక్టర్ వెంకటేశన్,కళారత్న డాక్టర్ కందుకూరి విజయ మోహన్ చేతుల మీదుగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజుకి డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. అలాగే తెలంగాణకు చెందిన ఇల్లందు నుంచి ఆరుసార్లు ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి నరసయ్యకి,తెలంగాణ జానపద గాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత,పవన్ కళ్యాణ్ సినిమాకి భీమ్లా నాయక్ పాట రాసిన మొగిలయ్యతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన సామాన్యులను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ అవార్డు అందజేయడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ గుత్తికొండ త్యాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. తనకు డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని,ఇది తన బాధ్యతలను మరింత పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజాసేవకు మరింత పునరంకితమవుతానని ఆయన స్పష్టం చేశారు.

# ముందస్తు మహాశివరాత్రి



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** ఉప్పలవాండ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ముందస్తు మహాశివరాత్రి వేడుకలను చిత్రలేఖనం ద్వారా అవగాహన కల్పించారు. విధ్యార్థుల్లో ఆధ్యాత్మిక విలువలను వివిధ రకాల రూపంలో గీయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేంద్ర కుమార్, డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు భేష్

– మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ 1921 ఫిబ్రవరి 14న దామోదరం సంజీవయ్య కర్నూల్ ప్రాంతంలో జన్మించారని,భారతదేశ చరిత్రలో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో దళిత వర్గాలకు చెందిన మొదటి ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య 1960 సంవత్సరంలో పదవి బాధ్యతలు చేపట్టారన్నారు. అతి చిన్నవయసులోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వారిలో ఒకడుగా నిలిచారన్నారు. దళిత వర్గాలకు చెందిన ఈయన కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు,సమ సమాజ స్థాపన,స్త్రీ శిశు సంక్షేమం,దళిత వర్గాల అభ్యున్నతి,కార్మిక హక్కుల రక్షణ కొరకు ఈయన



అనేకచర్యలుతీసుకున్నారు. దామోదరం సంజీవయ్య జీవితం ప్రజలందరికీ ఆదర్శం కావాలని ఈసందర్భంగామండలవిద్యాశాఖఅధికారి ఆర్.రెడ్డి శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖఅధికారి కార్యాలయ సిబ్బంది ఉబేదుల్లా, నరసింహులు, ఆదినారాయణ,రమేష్ పాల్గొన్నారు.

# లారీ ఢీకొని యువతి మృతి



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగర శివారు ఆలంఖాన్ పల్లె సర్కిల్ వద్ద వాలెంటైన్స్ డే నాడు తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శనివారం తిరుపతి నుండిగండికోటకుద్విచక్ర వాహనంపై వెళ్తున్న ప్రేమ జంటను లారీఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కేరళకుచెందిన సిరినాఅనేయువతిఅక్కడికక్కడే మృతిచెందగా, ఆమె ప్రియుడు గాయపడ్డాడు. మృతదేహాన్నిపోస్టుమార్టం కోసంరిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కడప టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యలో ధైర్యంగా ముందుకు వెళ్లాలి




■ అడిషనల్ ఎస్పీ విభూకృష్ణ ■ సందడిగా సర్వజ్ఞ వార్షికోత్సవం

**రాజుపాళెం, మేజర్‌న్యూస్;** ఉన్నత విద్య నుంచే విద్యార్థులు ధైర్యంగా ముందుకు వెళ్లినప్పుడే అనుకున్నది సాధిస్తారని ప్రొద్దుటూరుఅడిషనల్ ఎస్పీవిభూకృష్ణ అన్నారు శనివారం రాత్రి మండల కేంద్రమైన రాజుపాళెంలోని శ్రీ సర్వజ్ఞ ఉన్నత పాఠశాల 30 వ వార్షికోత్సవ ఉత్సవాలను ఆ పాఠశాల కరస్పాండెంట్ వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారుల ఆటపాటలతో సందడిగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో కూడా బాగా రాణించి తల్లిదండ్రులకుఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారుఈవార్షికోత్సవానికి హాజరైనందుకుసంతోషంగాఉందన్నారుపాఠశాల ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు తల్లిదండ్రులు పిల్లల చదువులు పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు ఒక సామాన్య కుటుంబం నుంచి కష్టపడి తాను చదవడం వల్ల ఈ స్థాయిలో ఉండటం జరిగిందని తెలిపారు సిబిఐటి కళాశాలల చైర్మన్ డాక్టర్ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తల్లిదండ్రుల త్యాగం ఎక్కువగా ఉందన్నారు వారి కష్టం ఫలితం మరువలేనిది అన్నారు వారి కష్టానికి అనుగుణంగా విద్యలో బాగా రాణించాలని విద్యార్థులకు సూచించారు అనంతరం ఈ పాఠశాలలో విద్యను అభ్యసించి వివిధ హోదాలో ఉన్న వారికి ఘనంగా సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రసాదు రామస్వామి రెడ్డి చిట్టిబాబు పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# భీమేశ్వర స్వామి పార్వతీదేవిలా మహాశివరాత్రి ఉత్సవాలు



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణం లోని శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసినటువంటి శ్రీ భీమేశ్వర స్వామి( మరకత లింగం ) పార్వతిసమేతమహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహి స్తున్నట్లు శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి యూత్ తెలియ జేశారు. తెల్లవారు జామున సుప్రభాత రుద్రా భిషేక పూజాక్యాంకారాలు ప్రారం భిస్తారు. అనంతరం అంకు రార్పణవనం దీక్ష కంకణదారులు అఖండస్థానం మండప ఆరాధన సర్వదేవత వాహనం బజారోహణం విగ్రహమూర్తుల మంగళ స్నానాలుసర్వదేవత శోడాశోపచార ప్రత్యేక పూజలు శాంతిహోమం మొదలైన కార్యక్రమాలునిర్వహిస్తారు. సాయంత్రంనాలుగుగంటలకుభీమేశ్వర స్వామి పార్వతి దేవి కళ్యాణం చూడ కన్నులు ముచ్చటగా నిర్వహిస్తారు. అనంతరం భీమేశ్వరస్వామిపార్వతీదేవులుపురవీధులలో మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది తదానంతరం లింగోద్భవ కాలం సామూహిక రుద్రాభిషేకాల జాగరణ నిర్వహిస్తారు శివపార్వతుల కల్యాణ అనంతరం మాధవరాయ స్వామి యూత్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాదమైన కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమానికి మైదుకూరు గ్రామ ప్రజలందరూ పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా సభ్యులు కోరుచున్నారు.

# సాహితీ లోకంలో అవధాన సిరి డాక్టర్ భూతపురి

ఆచార్య జి.పార్వతి



**పెండ్లిమర్రి , మేజర్ న్యూస్ :** అనేక అష్టావధానాలు, శతావధానం చేసి సాహితీ లోకంలో అవధాన సిరిగా డావ భూత పురి సుబ్రహ్మణ్య శర్మ చిరకీర్తిని సంపాదించుకున్నారని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శనివారం మహాకవి, శతావధాని డావ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ 89వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.పార్వతి, సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా డావ భూత పురి సుబ్రహ్మణ్య శర్మ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ డావ భూత పురి సుబ్రహ్మణ్య శర్మ సంస్కృతాంధ్ర భాషల్లో మహా పండితుడని, కవిగా, అవధాని గా, జ్యోతిషవాస్తు శాస్త్రజ్ఞులుగా బహుముఖీన ప్రతిభను ప్రదర్శించారని అన్నారు. ఆయనకు శ్రీకృష్ణదేవరాయలంటేచాలాఅభిమానమని, అందువల్లనే 3003 పద్యగద్యాలతో ఆయన చరిత్రను 'శ్రీకృష్ణభారతం' అనే కావ్యంగా మలచారని, ఇది ఆయన రచనల్లో మకుటాయమానమైందని అన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డావ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ భూతపురి మన కడప పట్టణంలో గజారోహణ, గండపెండేర, స్వర్ణహస్త కంకణాది గొప్ప సత్కారాలు పొందడం విశేషమన్నారు. రాయలు పుట్టిన మాఘబహుళ అష్టమినాడే ఆయన జన్మించారని, అందువల్లనే 30 సంవత్సరాలు కష్టపడి విజయనగర సామ్రాజ్య చరిత్రను గురించి రెండు మహాకావ్యాలు రచించారని అన్నారు. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ సంస్కృతంలో శ్రీకృష్ణదేవరాయలబాల్యవృత్తాంతంతో శ్రీకృష్ణరక్షణమనే నాటకాన్ని, శ్రీభద్రాచల రామ సుప్రభాతం, శ్రీషిరిడీసాయి సుప్రభాతం రచించారని అన్నారు. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ ధన్యజీవి అని, ఆయన పేరుతో ఆయన కుమారులు ప్రతి ఏటా పురస్కారాన్నిఅందజేస్తుండడం అభినందనీయమని అన్నారు. రచయిత కొత్తపల్లె రామాంజనేయులు మాట్లాడతూ రాములవారంటే భూతపురివారికి ఎనలేనిప్రీతి అని, ఆయన రచనల్లో రాములవారికి ప్రత్యేకస్థానంకల్పించారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్అసిస్టెంట్లుఆర్.వెంకటరమణ, ఎం. మౌనిక,సిబ్బందినీలకంఠేశ్వర్,సుమతి, శ్రీనివాసులు,యో.వే.వి.ఇంజనీరింగ్విభాగం రామచంద్రారెడ్డి,శ్రీనివాసాచారి, పాఠకులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ప్రజలకు, రైతులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగాకడపడిసిసిబిచైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి జిల్లా ప్రజలకు, రైతులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శివరాత్రిరోజునప్రజలు భక్తిశ్రద్ధలతో శివనామాన్నిజపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగారణ పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని పరివర్తనను కలిగిస్తాయని జిల్లాలోని ప్రజలు, రైతులందరూ భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పండుగను జరుపుకోవాలన్నారు

# పుల్వామా అమరవీరులకు నివాళి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** లోకా సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ ఫౌండర్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు శనివారం రాయలసీమ చైర్మన్ సి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక పుట్టపర్తి సర్కిల్ లో పుల్వామా దాడిలో మృతి చెందిన వీర సైనికులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం లోక సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జే. శ్రీనివాసులు, రాష్ట్ర మహిళా వింగ్ స్టేట్ లీగల్ అడ్వైజర్ సి.వి. జయలక్ష్మి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ రెడ్డి ప్రసన్న, కడప జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ టి. శిల్ప మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను గుర్తుంచుకోవలసిన అవసరం దేశ ప్రజలందరికీ ఉందన్నారు. వీర జవానులు లేనిదే మనం లేమని వారు గుర్తు చేశారు. పుల్వామా దాడి మన దేశానికి చీకటి రోజు అవుతుందని, ప్రాణ త్యాగం చేసిన వీర సైనికుల సేవలను స్మరించుకోవాలని తెలిపారు. అందుకే ఈరోజును బ్లాక్ డే గా పిలుస్తారని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించడం గొప్ప విషయ మన్నారు. దేశ సేవలో నేటి యువత ముందుండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుల్వామా దాడిలో అమరులైన వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోకా సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ పుచ్చా.జ్యోతికా రెడ్డి, జిల్లా అడ్వైజర్ ప్రణయ్, ప్రొద్దుటూరు వైస్ చైర్మన్ కిరణ్ అరుణ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీసిసి అధ్యక్షురాలు షర్మిలని కలిసిన సింగం రామకృష్ణా రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పరిరక్షణ పోరాటంలో భాగంగా శనివారం కడపలో జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆమెని అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ కామన ప్రభాకర రావుతోపాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆ పథకం పేరును మార్చడం చాపల దుర్మార్గమన్నారు. దీనిని కాంగ్రెస్పార్టీతీవ్రంగావ్యతిరేకించిందని, అందులోభాగంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలా ఉపాధి హామీ పరిరక్షణ పోరాట యాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ యాత్రకు రాష్ట్ర ప్రజల నుండి అపూర్వ స్పందన లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తే 2029లో సార్వత్రిక ఎన్నికలలో బిజెపికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం,రైతుల శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు దేశభక్తి పెంపొందించుకోవాలి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బ్లాక్ డే (2019 ఫిబ్రవరి14పుల్వామాదాడి) సందర్భంగా వీర మరణం పొందిన 40మంది సైనికుల చిత్ర పటానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ సైనికులు శేషారెడ్డి మరియు సిద్దయ్య లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని అలాగే ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని ఉన్నత చదువులు చదివి సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా కడుపు నింపడానికి పంట పండించే రైతుని సరిహద్దు ప్రాంతాల్లో కంటికి నిద్ర లేకుండా పహరకాస్తున్నసైనికులనుప్రతిఒక్కరు గౌరవించాలనిఅన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులకు శాలువాతోఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులుఇలియాస్ అహహ్మద్, ఇన్చార్జ ప్రధానోపాధ్యాయులు రాముడు, ఉపాధ్యాయులు గోశెట్టి రామ మోహన్, ఆవుల శ్రీనివాసులు, తవ్వా ఓబుల్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ రామ్ నాయక్, భూకే నాయక్ మహిళా ఉపాధ్యాయులు పాఠశాలసిబ్బందిఅమ్మసేవా సమితి అధ్య క్షులు వాగ్దాడం శివశంకర్ సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులుఇమ్మడిశెట్టిసతీష్‌బాబు పాల్గొన్నారు

# మటన్, చికెన్, చేప షాపుల దగ్గర అక్రమ వసూళ్లు ఆపాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మటన్, చికెన్, చేప షాపుల దగ్గర అక్రమ వసూళ్లు ఆపాలని భారతీయ జనతా పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు పాలెం రెడ్డి కిరణ్ తెలిపారు. శనివారం ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన చికెన్, మటన్, చేపలు అమ్ముకునే వారి నుండి వారం వారం రశీదు లేకుండా 300 రూపాయలు మున్సిపాలిటీకి కట్టాలని అక్రమంగా వసూలు చేస్తున్నారని, అంటే నెలకి దాదాపు 1500 రూపాయలు చెల్లిస్తున్నా మని, అయినా తమ షాపుల వద్దకు వచ్చి వ్యర్థా లను కూడా తియ్యరని, అలాంటప్పుడు తాము వారికి డబ్బులు ఎందుకు కట్టాలని పట్టణ స్థానిక షాపుల వారు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన



కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి ఆఫీస్ వద్దకు వచ్చి వారి బాధలను పంచుకొని తమకు న్యాయం చెయాలని వాపోయారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ అనుసంధానంగా సరైన రసీదు లేకుండా నెలకు 1500 చొప్పున దాదాపు 300 పైగా మాంసాహార షాపులు ఉంటే నెలకు మున్సిపాలిటీ వారు నాలుగు లక్షలు పై చిలుకు అక్రమంగా అన్యాయంగా దోచుకోవడం అనేది చాలా తప్పని తెలిపారు. ఇది వరకే కొత్త మార్కెట్ దోపిడీని అరికట్టేవిధంగా చర్యలు తీసుకోమని కోరామని, కానీ ఏమాత్రము కలెక్ట్ చెయ్యడం ఆపలేదని, అదేవిధంగా ఇప్పుడు మార్కెట్ కి ఎలాంటి సంబంధం లేని మాంసాహార షాపుల మీద దోపిడీని ఆపకుంటే ఈ రెండు విషయాల మీద కడప జిల్లా కలెక్టర్‌కు తెలుపుతామని వివరించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఆఫీస్ ని ముట్టడి చేస్తామని భారతీయ జనతా పార్టీ తరుపున వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రములో ప్రొద్దుటూరు రురల్ మండల అధ్యక్షుడు మురళి రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గురు ప్రసాద్, రవి శంకర్, గురు రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం



### పిఆర్ఎస్‌వైఎఫ్ విమర్శలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ భృతికి నిధుల కేటాయింపు లేకపోవడం దారుణమని ఆవేదన కడప ఉక్కు పరిశ్రమ ప్రస్తావన లేకపోవడం అన్యాయమని వ్యాఖ్య కడప: రాష్ట్ర బడ్జెట్‌లో నిరుద్యోగ యువత ఉపాధి, పరిశ్రమల స్థాపన, సూపర్ సిక్స్ హామీల అమలుకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రగతిశీల రెవల్యూషరీ విద్యార్థి, యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ విమర్శించారు. కడప నగరంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 పూర్తి స్థాయి బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయకపోవడం యువతను మోసం చేయడమేనని అన్నారు. ఎన్నికల ప్రచారంలో నారాచంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌నిరుద్యోగ భృతి నెలకు ₹3,000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా, నిరుద్యోగ భృతి కోసం నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమ న్నారు. రాయలసీమలోని కడప జిల్లాకు ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలుకల్పిస్తామనిఇచ్చినహామీ కూడా బడ్జెట్‌లో ప్రతిఫలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది జిల్లావాసుల ఆశలను దెబ్బతీసిం దన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి, రాష్ట్ర నాయకులు హరికృష్ణ రెడ్డి, జిల్లా నాయకులు ప్రవీణ్, వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో యువతకు అన్యాయం

### నిరుద్యోగ భృతికి నిధులు లేకపోవడం ఘోరం : డివైఎఫ్ఐ

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర బడ్జెట్ 202627లో యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ అఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ విమర్శించారు. విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఆయన తనయుడు నారా లోకేష్ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని గురుచేశారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా నిరుద్యోగ భృతి అమలుపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని పేర్కొన్నారు. కనీసం ఈ బడ్జెట్‌లో అయినా నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిస్తారని ఆశించిన నిరుద్యోగ యువతకు నిరాశే మిగిలిందన్నారు .యువజన, క్రీడల రంగానికి కేవలం రూ.438 కోట్లు మాత్రమే కేటాయించడం సరిపోదని విమర్శించారు. రాష్ట్రంలో ఒలింపిక్స్‌నిర్వహిస్తామనిప్రభుత్వం చెబుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మైదానాల అభివృద్ధిలేదని, క్రీడా వికాస కేంద్రాల్లో పరికరాలు, కోచ్‌లు కొరతగా ఉన్నాయని, పాఠశాలల్లో క్రీడా సామాగ్రి కూడా తగినంతగా లేదన్నారు. ప్రతి ఏడాది కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేసినా కొంత మేర ప్రయోజనం ఉండేదని, కానీ



అది కూడా జరగడం లేదని తెలిపారు. ఇప్పటికైనా యువత, క్రీడల అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని, నిరుద్యోగ భృతి రూ.3000 హామీ అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డి వై ఎఫ్‌ఐతరఫునడిమాండ్ చేస్తున్నామని వెల్లడించారు

# అఖిల భారత రెడ్డి సంఘులో పలువురు నియామకాలు

**- రెడ్డి సంఘంలో రాష్ట్రంలో బలోపేతం చేయాలి - ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి - రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.వైస్సార్ జిల్లా పులివెందులనియోజకవర్గంఅధ్యక్షులుగా వెన్నపూస చెన్నకృష్ణారెడ్డి , పులివెందుల నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులుగా కె. కోటీశ్వర రెడ్డి, కమలాపురం నియోజకవర్గం అధ్యక్షులుగా సగిలి శ్రీకాంత్ రెడ్డి, కమలాపురంనియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులుగాకల్లూరు రాజశేఖరరెడ్డి, సింహాద్రిపురం మండల రైతు విభాగం అధ్యక్షులుగాపోచంరెడ్డి



చెన్నకేశవరెడ్డి, ముద్దనూరు మండల అధ్యక్షులుగా సీరమ్మగారివెంకటసుబ్బారెడ్డి లను నియమించినట్లు జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘం తరఫున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తమ నాయక త్వంలో రాష్టంలోరెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని తెలిపారు.రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మన సేవా ప్రయాణంవిజయవంతంకావాలనిహృద యపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్రప్రధానకార్యదర్శి మురుకూటిరామభూపాల్‌రెడ్డి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుం తలరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మం చాల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లాల, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వర్ణ నంది పురస్కారానికి మండల వాసి

### డా దీటి గోపాల కృష్ణయ్య ఎంపిక




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వైస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం శ్రీ వినాయక ఫౌండేషన్ ఫౌండర్& చైర్మన్ డా" దీటి గోపాల కృష్ణయ్య కు స్వర్ణ నంది పురస్కారానికి ఎంపిక అయ్యారు.ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశేష సేవా కార్యక్రమాల నందు కృషి చేస్తున్న వారికి ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేస్తున్న స్వర్ణ నంది పురస్కారాలు 2026 కు కడప జిల్లా దువ్వూరు మండలం నందు శ్రీ వినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవలు కేవలం గుర్తించి ఈనెల 22వ తేదీ ఆదివారం హైదరాబాదు జూబ్లీహిల్స్ ప్రసాద్ ల్యాబ్ నందు దీటి గోపాల కృష్ణయ్య ని సినిమా పెద్దల చేతుల మీదుగా పురస్కారము ప్రధానం చేయనున్నట్టు ఆదర్శ కళానిలయం వారు తెలియజేశారని శ్రీ వినాయక ఫౌండేషన్ ఫౌండర్ డిటి గోపాలకృష్ణ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ వినాయక ఫౌండేషన్ కు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు

# బడ్జెట్‌లో గ్రంథాలయాలకు సరిపడ్డ నిధులు ప్రభుత్వం కేటాయించాలి

### రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం డిమాండ్

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరంకు సంబందించిన బడ్జెట్ పుస్తకంలో డిపార్ట్మెంట్ వారీగా కేటాయి ంచిన కేటాయింపుల్లో జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు సంబందించిన జీతాల కొరకు కేటాయించి బడ్జెట్ మొత్తం 36.30.48 (36.34 ) కోట్ల రూపాయల మాత్రమే కేటాయించడం జరిగింది దీన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం తీవ్రంగా వ్యతిరేకించున్నది.గత రెండు సంవ త్సరాలనుండి రిటైర్డ్ అయినా ఉద్యోగులకు చెల్లించవలసిన బెనిఫిట్స్ సుమారుగా 20 కోట్ల రూపాయలు కాగా ప్రతి నెలకు ఉద్యోగుల జీతాలు మరియు పెన్షన్లు సుమారుగా 10 కోట్ల రూపాయాలు అవసరం అనగా సుమారుగా సంత్సరం నాకు 120 కోట్ల రూపాయాలు మరియు ఈ జులై మాసం కు మరో 25 మంది రెగ్యులర్ ఉద్యోగులు పదవీవిరమణ చేస్తున్నారు. వీరికి చెల్లించవలసిన బెనిఫిట్స్ మరో 15 కోట్ల రూపాయాలు అదనపు భారంగా మారె అవకాశం ఉంది. అనగా మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరానికి సుమారుగా సుమారుగా 150 కోట్ల రూపాయలు అవసరం కాగా ప్రభుత్వం కేవలం 36.30 కోట్ల రూపాయాలు మాత్రమే ప్రతిపదించడం తీవ్ర అన్యాయం అని ప్రభుత్వం దృష్టికి తీసుకువసు_్తన్నాము.కొన్ని జిల్లాల్లో గత సంవత్సరం డిసెంబర్ నెల నుండి ఉద్యోగులకు జీతాలు, పెన్షన్స్ కు చెల్లించడం లేదు. ఫిబ్రవరి నెల నుండి సుమారుగా10ఉమ్మడిజిల్లాల్లో ఉద్యోగులకు, పెన్షన్స్‌దారులకుజీతాలు,పెన్షన్స్‌లు చెల్లిం చడానికి తగిన నిధులు జిల్లా గ్రంథాలయంలో సంస్థలల్లో లేవు. దీన్నితో ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు పూర్తిగా ఆగిపోయే అవకాశం ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సంస్థలు చెల్లించవలసిన సెస్‌బకాయిలుగత 4 సంవత్సరాల నుండిసుమారుగా 250 కోట్ల రూపాయలు పైగానే బకాయిలు చెల్లించ వలసి ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంకు సుమారుగా 100కోట్ల రూపాయలు చెల్లిం చవలసి ఉన్న కూడా ఉద్యోగులు మునిసి పల్ అధికారుల దగ్గరకు వెళ్ళితే మ దగ్గర సరిపడ్డ నిధులు లేవనే సమాధానం వస్తున్నది.ప్రభుత్వం చెల్లింపులకొరకుచట్టసవరణచేయవలసిన అవసరం ఉన్నది అని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎప్పటికప్పుడు లైబ్రరీ సెస్ చెల్లిం చడానికి చట్ట సవరణ చేయాలి మరియు మునిసి పాలిటీలు వసూలు చెసిన లైబ్రరీ సెస్ మొత్తం 3 నెలలు లోపల జిల్లా గ్రంథాలయ సంస్థల నిధులకు చెల్లించక పోతే మున్సిపాలిటీలు వసూలు చేసిన లైబ్రరీ సెస్ మొత్తం నుండి15% సర్వీస్ టాక్స్ మొత్తం కోల్పోయే విధంగా చట్ట సవరణ చేయాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుంది.రిటైర్డ్ ఉద్యోగులు బ్రతికి ఉండే రోజుల్లో బెనిఫిట్స్‌వచ్చేఅవకాశం ఉందా?ఉద్యోగంలో సుమారుగా 30 సంవత్సరాల నుండి వివిధ హోదాలలో పనిచేసి జీవితం చివరి దశలో పదవివిరమణ చేసిన ఉద్యోగులు ప్రశాంతంగా తమ జీవనం గడపవలసి ఉన్న కాలంలో తమకు రావలసిన బెనిఫిట్స్ కోసం ఎదురు చూపులు చూస్తూ తాము బ్రతికి ఉన్న రోజుల్లో వస్తుందా? రాదా? అనే తీవ్ర మానసిక వేదనకు గురి అగుచున్నారు. పదవీవి రమణతో వచ్చే డబ్బుతో తన అర్యోగం కొరకు, పిల్లల భవిష్యత్తు కు పనికి వస్తుంది అని ఆశ ను నిరాశతో బ్రతుకు వెళ్ళాలదీయాల్సినపరిస్థితి నెలకొన్నదిఅని పదవి విరమణ చెందిన ఉద్యోగులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు అని తెలియ జేస్తున్నాము. ఉద్యోగుల జీతాలు,పెన్షన్లు 010పద్దు ద్వారా చెల్లించండి లేదా ఉద్యోగుల జీతాలు, పెన్షనలకు సారిపడేపూర్తి గ్రాంట్‌నువిడుదలచేయాలిని డిమాండ్ చేస్తున్నాము. జిల్లా గ్రంథా లయం సంస్థల ఉద్యోగులకు కు సరిపడ్డ జీతాలు పెన్షన్స్ లుకు నిధులుమంజూరు కొరకు ఉపాధ్యాయఎమ్మెల్సీలకు,అన్ని ఉపాధ్యాయ సంఘాలు,రాష్ట్ర జీూజసంఘాలు ప్రభుత్వంపైనవత్తిడి తీసుకు రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథా లయ సంస్థల ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

# విభూది,గంధం అలంకరణలో నరసింహస్వామి, అమ్మ వార్ల దర్శనం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ప్రారంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా వైభవంగా హోమం అభిషేకం పూజా కార్యక్రమం ప్రధాన అర్చకుడు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణ లో భాగంగా మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని విభూది, గంధం తో ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మాఘ మాసంలో స్వామివారికి అంగ రంగ వైభవంగా పలు రకాల నది జలాలతో, తైలంతో విశేష పూజలు నిర్వ హించామని, ముఖ్యం గా మహా శివరాత్రి ముందు రోజు సందర్భంగా శనివారం కావున స్వామివారికి విభూది,గంధం అలంకరణ లో దర్శనం ఇచ్చారు ఈ అలంకరణ లో దర్శనం చేసుకోవడం వలన పలు రకాల కష్టమైన పనులు సకాలంలో నెరవేరుతాయి అని అలాగే కోర్టు సమస్యలు, స్థిరస్థాయి సమస్యలు తొలగి పోతాయి అని ప్రగాఢ నమ్మకం అని తెలిపారు, తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందిం చడం జరిగినది, అన్నదాన కైంకర్యం నిర్వ హించినవారు లక్ష్మీ నరసింహ స్వామి కుటుంబ సభ్యులునిర్వహించారుఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా సదాశివుడు ఊరేగింపు...



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో గుండ్లపల్లి ఏటిగడ్డ సదాశివుని ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా గుండ్లపల్లి సదాశివుని ఆలయంలో స్వామివారికి నెల రోజులుగా శివమాల భక్తులు పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించారు. శనివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామివారిని చాందిని బండి లో అలంకరించి గ్రామంలో ఊరేగింపులో సర్పంచ్ మౌలాలి తోబాటు హరినాథరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఊరేగింపులో చెక్క భజనలు, మహిళల కోలాటాలు, బాణసంచా, పలుసాంస్కృతిక కార్యక్రమాలతో జనాలను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టమోటో రైతులకు లాభం చేకూర్చడమే మార్కెట్ కమిటీ లక్ష్యం

– మార్చి నుండి 15 కేజీల క్రేట్లతో వేలం పాటలు – మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం,కార్యదర్శి జగదీష్ వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మార్కెట్ యార్డుకుటమాటోలు తీసుకొచ్చే రైతులకు లాభాలు అందించేలా పాలకవర్గం పనిచేస్తుందని చైర్మన్ జంగాల శివరాం రాయల్,సెక్రటరీ జగదీష్ వెల్లడించారు.శనివారం మదనపల్లి మార్కెట్ యార్డులో మండి వ్యాపారులతో కలిసి చైర్మన్, కార్యదర్శిసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి ఒకటో తారీకు నుండి 15 కేజీల క్రేట్లతో వేలంపాటలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఇక పెద్ద క్రేట్లకు స్వస్తి పలుకుతున్నట్లు పేర్కొన్నారు.చిన్న క్రేట్ల వల్ల రైతులకు మేలు జరుగుతుందన్న



కారణంతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే చెన్నై నుండి 15 కేజీల క్రేట్లను కొనుగోలు చేసిన వ్యాపారి మదనమోహన్ రెడ్డిని చైర్మన్ అభినందించారు.మదనపల్లి మార్కెట్ నుండి బయటి రాష్ట్రాలకు టమాటాలు తీసుకెళ్లే ప్రతి వాహనానికి అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు.ఇక సీజన్ ప్రారంభం కావడంతో సకాలం లో మార్కెట్ యార్డు నుండి వారు అమ్మకాలు జరిగే ప్రాంతాలకు వాహనాలు వెళ్లేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇందుకోసం పోలీ సులు, మార్కెట్ కమిటీ సిబ్బందితో ట్రాఫిక్ సమ స్యను పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.మార్కెట్ యార్డుకి సంబంధించి ఎలాంటిరాజకీయాలులేవని,కేవలంరైతులు, వ్యాపా రులలాభసాటికోసమేనిర్ణయాలు తీసు కుంటున్నట్లు చెప్పారు.ఏవైనాసమస్యలుఉంటేతమదృష్టికి తేవా లనిసూచించారు.ఈ సమావేశంలోమండి వ్యాపా రులు బాబు, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# శ్రీశైలంలో అలరించిన పసుపులేటి ప్రవచనం

ఒంటిమిట్ట శ్రీ పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు. పసుపులేటి శంకర్




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;** శివం అంటే శుభం కళ్యాణం అని ఒంటిమిట్ట శ్రీ పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి క్షేత్రం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం భ్రామరి కళావేదిక నందు శివతత్వం గురించి శంకర్ ప్రవచనం చేశారు. పరమశివుడు పార్వతిదేవిసాహితతుడై నంది వాహన రూడుడై రుద్రరుద్ర గణాలతో విశ్వ మంతాపర్యటించి ఒక్క శ్రీశైలం క్షేత్రం లో కాలుమోపుతారన్నారు. శివార్చన శివాభిషేకం జరిగే చోట మంగళకరమైన మామిడాకుల తోరణం వేలాడు తుందన్నారు.శివుని శిరముపైన కాసిన్ని నీళ్లు పోస్తే కరుణించి కటాక్షిస్తారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి అష్టాదశ శక్తి పీఠలలో ఒకటైన శ్రీశైలం క్షేత్ర దర్శనము సనాతన ధర్మ వారసులు ప్రతి ఒక్కరు దర్శించాలన్నారు.

# శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయంలో మొదలైన శివరాత్రి వేడుకలు

– లోక కల్యాణార్థం లక్ష్మీ,గణపతి హోమం,రుద్రాభిషేకం – పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు,భక్తాదులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకునిశ్రీ పార్వతీ పరమేశ్వర (రామలింగేశ్వర ) శివాలయంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం మహా శివరాత్రి కావడంతో ఆలయంలో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించనున్నారు.శనివారం ఆలయంలో ఉదయం నుండే ఆధ్యాత్మిక వాతావరణం నెల కొంది. అలాగే లోక కళ్యాణార్థం,విఘ్నాలు తొలగి ప్రజలకు శుభం కలగాలని కోరుతూ ఉద యం శాస్త్రోక్తంగాలక్ష్మీ,గణపతిహోమాలునిర్వహిం చారు.



అదేవిధంగా మహాదేవునికి అత్యంత ప్రీతికరమైన ఏకాదశ రుద్రాభిషేకాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వేదాంత్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్వామివారి భక్తులు,బసినికొండ ప్రజలు పాల్గొని స్వామి వారికి పూజలుగావించి కృపాకటాక్షానికి పాత్రుల య్యారు. ఆదివారం మహాశివరాత్రి కావడంతో ఆలయంలో శివనామ స్మరణతో శివకోటి జప యజ్ఞంనిర్వహించ బడు తుంది. శివరాత్రి సంద ర్భంగా రాత్రికి భజనలు, శివలీలలు,సాంస్కృతిక కార్యక్రమాలతో మహాజా గరణ జరుగు తుంది.అనంతరం సోమ వారం భక్తులకు స్వామివారి ప్రసాదంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఅన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

# సీనియర్ జర్నలిస్టు తల్లి మృతి

నివాళులర్పించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు , సీనియర్ జర్నలిస్ట్ నాగేశీడ్ల వెంకటసుబ్బారెడ్డి తల్లి రామ సుబ్బమ్మ నిన్నటి రోజు మృతి చెందారు, విషయము తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ ఆరవ శ్రీని వాసులురెడ్డి గతరాజుపల్లి రామసుబ్రమణ్యం మృతదేహాన్ని సందర్శించి ఆయన నివాళులర్పించి ప్రగాడ సంతాపం తెలిపారు.అనంతరంనాగేళ్ల సుబ్బారెడ్డిని కుటుంబసభ్యులనుఓదార్చి ప్రగాడసంతాపంతెలిపారు . ఆయ న వెంట బిరంజయరామిరెడ్డి,వార్త సీనియర్ జర్నలిస్ట్ చిన్నపరెడ్డి తో పాటు పలువురునాయకులుమృతిచెందినరామసుబ్బమ్మభౌతికాయానికి పూలమాల వేసినివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# మెడికల్ మాఫియా భారీ నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలి

– ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన పాలక ప్రభుత్వాలు వైద్యం ప్రైవేటుకరణ దిశగా అడుగులు

– పులివెందుల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో విచ్చల విడిగా పెరిగిపోయిన మెడికల్, ఫార్మా రంగాల్లో నెలకొన్న మాఫియా ధోరణి అరికట్టాలని, వైద్యం ప్రైవేటీకరణ( పిపిపి )విధానాన్ని విరమించు కోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు పులివెందుల ఆర్డీవో మరియు డిప్యూటీ డిఎం హెచ్ ఓ కార్యాలయాల వద్ద సిపిఐ పులివెందుల సమితి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు ఆర్డీవో చిన్నయ్యకు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బ ందికి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముఖ్యంగా రాష్ట్రంలో మెడికల్ రంగం ఒక పెద్ద మాఫియాగా రూపాంతరం చెందిందని రాష్ట్రంలో బోగస్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతు న్నా యని నిలువల పేరుతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం నుంచి అనుమతులు పొంది ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నారని రాష్ట్రంలో ఒక చిన్న పిల్లలకు సంబంధించిన నిషేధిత టానిక్ మార్కెట్లో విస్తృతంగా విక్రయిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని అదేవిధంగా ఎలాంటి అర్హత లేని వారు బోగస్ సర్టిఫికెట్లతో మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారారని అన్నారు బీఫార్మసీ ఏం ఫార్మసీ వంటి అర్హత కలిగిన వారు ఎంతమంది ఉన్నారో స్పష్టత లేదని రాష్ట్రంలో ఉన్న



60వేల మందుల దుకాణాల్లో సగానికి పైగా అర్హత లేని వారు ఉన్నారని అదేవిధంగా మెడికల్ డ్రగ్స్ యంత్రాంగంముడుపులుతీసుకునిబోగస్ మాఫియా తయారీదారులను,పంపిణీదారులనుప్రోత్సహి స్తుం దని ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసి నిమ్మకు నీరత్తి నట్టు వివరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరచి వీటన్నిటికీ అడ్డు కట్టే వేసే దిశగా ప్రభు త్వంచర్యలుతీసుకోవాలనిలేదంటే రాష్ట్రంలోని ప్రజ లతోపెద్దఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు

## పీలేరులో పడగ విప్పిన భూ తగాదాలు ముగ్గురికి తీవ్ర గాయాలు



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరులో భూతగాదాలతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బాధితులు తెలిపిన వివరాల మేరకు పీలేరు పట్టణం బండ్ల వీధిలో కాపురం ఉండే బోదేషా వలి (55) కు పీలేరు పట్టణం తిరుపతి మార్గం ఆయిల్ సీడ్స్ ఫ్యాక్టరీ కి ఎదురుగా వారసత్వంగా వస్తున్న భూమి ఉన్నదని అదే భూమి పీలేరు పట్టణం పద్మావతి నగర్ కు చెందిన టిడిపి నాయకులు మౌలా అనే వ్యక్తి తన తండ్రి పేరు నా పట్టా ఉన్నదని ఆరోపిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జెసి కోర్టులో విచారణ జరుగుతున్నదని ఈ నేపథంలో ఈ భూమి విషయమై సదరు చేను వద్ద ఇరువురు గొడవ పడడంతో ఈ గొడవలో బండ్ల వీధికి చెందిన బోదేశావలి (55), అతని కుమారుడు జాకీర్ షరీఫ్ (32), బావమరిది సయ్యద్ బాషా (29) కు తల కాళ్లు పై తీవ్ర రక్త గాయాలయ్యాయి ఈ విషయమై బోదేస వలి మౌలా పై పీలేరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్షతగాత్రులు పీలేరు ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు తిరుపతి తరలించారు.

## ఏపీ బడ్జెట్ - 2026 అంకెల గారడీ తప్ప ఇంకేమీ లేదు

**- అన్నమయ్య జిల్లాకు ఒరిగింది శూన్యం**

**- సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు విమర్శలు**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తరఫున అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పద్దుల బడ్జెట్ కాదని సంక్షేమాన్ని అభివృద్ధిని జోడెద్దుల్లాగా నడిపే బడ్జెట్ అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ బడ్జెట్లో ఏమీ లేదని,అన్నమయ్య జిల్లాకు తీరని ద్రోహం చేసిందని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఆరోపించారు.రూ.3,32,205 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ సగం ద్రవ్య లోటుతో ఉందని ఇందులో అప్పులు,ప్రజలపైన భారాలు,అంబానీ ఆదానీలకు వడ్డించడం తప్ప ఇంకేమీ లేదన్నారు.రైతాంగానికి,వ్యవసాయ కూలీలకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చే విధంగా లేదనన్నారు.ఈ నెల 12న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం,రైతాంగం,వ్యవసాయ కూలీలు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,పంటలకు గిట్టుబాటు ఇవ్వాలని ఉపాధి హామీని పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. .రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా పూర్తి ఎప్పుడు అవుతుందో సమాధానం చెప్పాలన్నారు.మదనపల్లి మెడికల్ కాలేజీ,మదనపల్లి ట్రాఫిక్ సమస్య పరిస్కారం,జిల్లాలో రైతాంగానికి అనుకూలంగా టమోటా హబ్ ఏర్పాటు వంటి వాటికీ ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దుర్మార్గ బడ్జెటుని వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## అట్లూరు మండల ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

**ముడమాల ప్రభాకర్ రెడ్డి అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు**



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల ప్రజలకు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక భావనతో మహాశివరాత్రి పండుగను జరుపుకోవాలని ఆ పరమేశ్వరుని కరుణ కటాక్షాలు ప్రజల అందరిపై ఉండాలని ఆయురారోగ్యాలను, సిరి సంపదలను ఆ పరమేశ్వరుడు ప్రసాదించాలని పేర్కొన్నారు .

**అట్లూరు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు**

**పాలకొండు రాజశేఖర్ రెడ్డి, మండల టిడిపి యువ నాయకులు**



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల ప్రజలకు టిడిపి మండల యువ నాయకులు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక భావనతో మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఉపవాసం, జాగరణ దీక్షలను అత్యంత నిష్టతో ఆచరిస్తున్న భక్తులకు, ప్రజలకు ఆ పరమశివుడు ఆయురారోగ్యాలను, సకల శుభాలను అనుగ్రహించాలని పేర్కొన్నారు.

## ఆదర్శప్రాయుడు దామోదరం సంజీవయ్య, వీర జవాన్లుకు ఘన నివాళి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 14 న దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా, ఫిబ్రవరి 14 న జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పుల్వామా జిల్లా అవంతి పారా వద్ద ముష్కరుల దాడి లో అమరులైన వీర జవాన్ల వర్ధంతి సందర్భంగా రైల్వే కోడూరు పట్టణంలో ఎస్ సి హాస్టల్ లో వార్డెన్ అమ్రుత జోష్ణ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పుల్వామా జిల్లా అవంతి పారా వద్ద ముష్కరుల దాడి లో అమరులైన వీర జవాన్లకు , దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని ఆమె అన్నారు.

ఆమె విద్యార్థునులకు క్షుణ్ణంగా వివరిస్తూ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఫిబ్రవరి 14, 1921 –జన్మించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి , తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో ఆంధ్రరాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది.దామోదరం సంజీవయ్య గొప్ప జాతీయ నాయకుడిగా ప్రముఖ దేశ నాయకుల చేత మన్ననలు పొందారు. ఏ రాజకీయ నేపథ్యం లేని అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చిన రాజయోగి అని అందరి చేత కీర్తించబడినాడు. 1960లో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా దళితుడైన దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి కావడం దేశంలోనే ఒక సంచలనం. 1960 జనవరి 11వ తేదీన పదవీ ప్రమాణస్వీకారం చేసేనాటికి ఆయన వయసు 38 సంవత్సరాలు మాత్రమే. అప్పటికే మంత్రిగా 8 ఏళ్ళుగా అనుభవం ఉన్న ఆయన ముఖ్యమంత్రిగా పని చేసింది కేవలం రెండేళ్ల స్వల్పకాలమే. అయినా అనేక సామాజికఅభ్యుదయ కార్యక్రమాలను చేపట్టారు. ఆనాడు ఆయన చేపట్టిన పలు విధానాలు ముందు తరాలకు మార్గదర్శకాలు అయినాయి. పులిచింతల ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది వీరి హయాంలోనే. వృద్ధాప్య జీవనభృతిని, అవినీతి నిరోధక శాఖల ఏర్పాటు, కార్మికులకు బోనస్ ఇచ్చే పద్ధతికి వీరే ఆధ్యులు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులోనే విధిగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఉత్తర్వులు జారీ చేశారు. చట్టాలను సమన్వయ పర్చడానికి లా కమిషన్ ను ఏర్పాటు



చేశారు. అప్పటి వరకు వేరుగా ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్లను ఏకం చేసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్గా రూపొందించారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటి ఏర్పాటు ఆయన హయాంలోనే జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయన అధ్యక్షతలోనే 1960లో అఖిల భారత తెలుగు మహాసభ మొదటిసారిగా హైదరాబాద్లో జరిగింది. ఇందిరాగాంధీ, లాల్బహదూర్శాస్త్రీజీల మంత్రివర్గాల్లో కూడా పని చేశారు. ప్రతిపదవిలోను ఆయన రాణించారు. ఎన్నో పదవుల్లో ఎంతో కాలం పాటు కొనసాగి నప్పటికీ ఆయన నిర్ధనుడే.. ఏదో ఒక ప్రాంతానికి ఒకవర్గానికి చెందిన వ్యక్తికాదు. రాజకీయ రంగంలో అతి చిన్న వయసులో అత్యున్నత శిఖరాలను అందుకుని ప్రజా సేవే పరమావదిగా, నిస్వార్ధపరునిగా స్వలాభాపేక్ష లేని ప్రజల మనిషి దామోదరం సంజీవయ్య ఇలాంటి మహానుభావులను అనుసరించి మన దేశానికి సేవ చెయ్యడం లో అందరు భాగస్వాములు కావాలని ఇలాంటి మహనీయులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని ఆమె కోరారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పుల్వామా జిల్లా అవంతి పారా వద్ద ముష్కరుల దాడి లో అమరులైన వీర జవాన్లకు కూడా శ్రద్ధాంజలి.మన దేశంకోసం ప్రాణాలు అర్పించి ప్రజాస్వామ్యానికి పునాదులై పునీతులైనారు నేటి మన నిచ్చింత జీవనం వారి అవిశ్రాంత త్యాగ ఫలం. వారి చరిత్రను వేనోళ్ళ పోగుడుదాం. వీర మరణం పొందిన యోధానుయోధులారా మీకు వందనం. భరతమాత ముద్దు బిడ్డలారా మీ వీర శౌర్యపరాక్రమాలు మీ కీర్తిచంద్రికలు మీ సాహసకృత్యాలు సైనికులందరికీ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం వీర సైనికుల సేవలు మరువలేనివని ఆమె వివారించారు.

## విశ్వంలో ముగిసిన ఏఐ అండ్ రోబోటిక్స్ వర్క్‌షాప్

**- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ ఫిబ్రవరి 10 నుండి 14 వరకు ఒక వారం పాటు శాఖాస్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ వర్క్‌షాప్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఆధునిక ఇంజినీరింగ్ అనువర్తనాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులకు సిద్ధాంతపరమైన అవగాహనతోపాటు ప్రాయోగిక అనుభవాన్ని అందించడం జరిగింది.ఈ వర్క్‌షాప్‌కు రిశాప్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ సంస్థకు వ్యవస్థాపకుడు మరియు సీఈఓ ఎం.దేవ నాగేంద్ర రియల్ టైమ్ ఏఐ అనువర్తనాలు మరియు ప్రస్తుత పరిశ్రమ ధోరణులపై లోతైన అవగాహన కలిగించే ఉపన్యాసాలు అందించారు.ఆయనకు టీమ్ లీడ్ బుర్రి ప్రసాద్ మరియు ట్రైనర్ శ్రీమతి జి.గీత సహకరించి,రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై హ్యాండ్స్-ఆన్ సెషన్లు మరియు ప్రాయోగిక ప్రదర్శనల ద్వారా పాల్గొన్న విద్యార్థులను మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని,పరస్పర చర్చలు,ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు సాంకేతిక అంశాలపై చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్ విద్యా సిద్ధాంతం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి,విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మరియు కెరీర్ సిద్ధతను మెరుగుపరిచింది.ఈ కార్యక్రమం ముగింపు తరువాత విశ్వం ఇంజనీరింగ్ ఈసీఈ విద్యార్థులందరూ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి మరియు ఎం.ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## డీకేట్ భూమిని సర్వే నెంబర్లు మార్చి రీస్టార్ట్ చేశారు చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని అహోబిలాపురం గ్రామ పొలం గయ్యాలి డీకేటి భూమిని సర్వే నెంబర్లు మార్చి రిజిస్టర్ చేశారని బాధితులు ఓబులు, రామనాథ జైపాల్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో 44 బార్ టు సర్వేనెంబర్ లో రెండు ఎకరాల 45 సెంట్లు భూమిని పులివెందుల మండలం అచ్చ వెల్లి గ్రామానికి చెందిన జయమ్మ మరియమ్మలు పేరు మీద రిజిస్టర్ అయి ఉంది ఆ భూమిని ఇతర వ్యక్తులకు విక్రయించగా. వారు రిజిస్టర్ చేయించుకోవాలని రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ రిజిస్టర్ అధికారులు సర్వేనెంబర్ ఆ భూమిని చూసి రిజిస్టర్ చేయమని ఇది డీకేటి భూమిని చెప్పారు.. దీంతో ఆ భూమిని ఎలాగైనా సర్వే నెంబర్ మారిస్తే రిజిస్టర్ అవుతుందని రైటర్ ద్వారా తెలుసుకొని భూమి అమ్మిన వారి వివరాలు తెలుసుకొని వారి దగ్గరికి వెళ్ళగా వారు అప్పటికే మృతి చెందారని తెలిపారు మరణించిన వారి కుమారులకు డబ్బులు ఆశ చూపి రిజిస్టర్ కార్యాలయంలో సర్వేనెంబర్ 44 /2 గాఉన్న భూమిని 44/4 బి గా సవరణ చేసి రిజిస్టర్ చేయడం జరిగిందని బాధితులు వాపోతున్నారు అందువల్ల సంబంధిత అధికారులు వీటిని పరిశీలించి డాక్యుమెంట్ రద్దుచేసి అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంపై తాసిల్దార్ నజీర్ అహ్మద్ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకాలకు నిధులు లేవు

**- రాజోలు జలాశయం రైతు మద్దతు ధరలపై కేటాయింపులేవీ లేవని ఆక్షేపణ**
**- మహిళలు రైతులు నిరుద్యోగులను నిరాశపరిచిన బడ్జెట్**
**- అప్పులపై స్పష్టతలేని అంకెల గారడి బడ్జెట్**
**- వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెద్యం వెంకటసుబ్బారెడ్డి..**



**కడప మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో శనివారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెద్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు, శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ రైతాంగం మహిళలు నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు, రాయలసీమ ఎత్తిపోతల లిఫ్ట్ పథకాలకు గుండు సున్నా నిధులు కేటాయించారని, వైఎస్ఆర్ కడప జిల్లాలో కేసీ కెనాల్ సింద్రీకరణలో భాగంగా సుమారు రెండు దశాంశ తొంభై ఐదు టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణంలో ఉన్న రాజోలు జలాశయానికి కూడా నిధులు కేటాయించలేదని తెలిపారు, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలపై స్పష్టత లేదని రైతు మద్దతు ధరల అమలుపై ఎలాంటి కేటాయింపులు లేవని పేర్కొన్నారు, నిరుద్యోగ భృతి ఉద్యోగావకాశాల సృష్టిపై కూడా బడ్జెట్ లో స్పష్టమైన ప్రణాళిక కనిపించడం లేదన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు యాభై సంవత్సరాల వయస్సులోనే పింఛన్లు అందిస్తామని చెప్పి ఆ దిశగా తగిన నిధులు చూపలేదని తెలిపారు, పనికి ఆహార పథకానికి తగినంత కేటాయింపులు చేయకుండా నిర్వీర్యం చేసేలా బడ్జెట్ రూపొందించారన్నారు, విద్య వైద్యం వ్యవసాయం వంటి ప్రాధాన్య రంగాలకు అరకొర నిధులు మాత్రమే కేటాయించారని తెలిపారు విద్యుత్ ఉత్పత్తి రంగంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని అన్నారు, అసెంబ్లీ సాక్షిగా అప్పుల అంశంపై ఆర్థిక మంత్రి స్పష్టమైన వివరణ ఇవ్వలేదని మరో లక్ష కోట్ల రూపాయల అప్పులతో ప్రభుత్వాన్ని నడపాలనే సంకేతాలు ఈ బడ్జెట్ లో కనిపిస్తున్నాయన్నారు, మూరెడు కేటాయింపులకు బారెడు గొప్పలు చెప్పుకునే విధంగా అంకెల గారడీతో ఈ బడ్జెట్ రూపొందించారని అన్నారు, ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉన్న ఈ బడ్జెట్ పై ప్రభుత్వం పునరాలోచన చేసి రాయలసీమకు రైతాంగానికి మహిళలకు నిరుద్యోగులకు న్యాయం చేసేలా తగిన సవరణలు చేయాలని ఆయన అన్నారు..

## ఫుడ్ బ్యాంక్ ద్వారా
# పేదల ఆకలి తీరుస్తున్న హెల్పింగ్ మైండ్స్

**- మదనపల్లె టూ టౌన్ ఎస్.ఐ రామాంజులు ప్రశంసలు**
**- ఘనంగా ఫుడ్ బ్యాంక్ 6వ వార్షికోత్సవ వేడుక**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పుల్వామా అమరవీరుల జ్ఞాపకర్థంగా ఫుడ్ బ్యాంక్ నందు హెల్పింగ్ మైండ్స్ బృందం భోజనం ప్యాకెట్స్ ఏర్పాటు చేశారు.శనివారంతో ఫుడ్ బ్యాంక్ సేవలు 6 ఏళ్లు పూర్తి కావడంతో ముఖ్య అతిథిగా మదనపల్లి టూ టౌన్ ఎస్.ఐ రామాంజులు ఫుడ్ బ్యాంక్ ను సందర్శించి ఆహారం అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా ఆయన మదనపల్లి ముఖ్య కేంద్రంగా అనేక సేవాకార్యక్రమాలు చేపడుతున్న హెల్పింగ్ మైండ్స్ బృందాన్ని అభినందిస్తున్నామన్నారు.అందులో ముఖ్యంగా ఫుడ్ బ్యాంకు ద్వారా నిరుపేదల ఆకలి తీర్చడం ఓ వినూత్న కార్యక్రమమని కితాబునిచ్చారు. అబూబకర్ సిద్దిక్ నేతృత్వంలో సంస్థ సేవలు మరింత విస్తృతం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హరి,కానిస్టేబుల్ అల్లబకాష్,హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్,సంస్థ సభ్యులు దినకర్,నవీన్,సైషా వల్లి,అమీన్,ప్రేమ్ పాల్గొన్నారు.

# ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై అన్నివేళలా ఉండాలి

**- వైకాపా స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ తుర్లు ఆనంద్ యాదవ్**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పరమశివుడు ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు,ప్రజలకు మహాశివరాత్రిని పురస్కరించుకొని



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ,ఏపీ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు తుర్లు ఆనంద్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ శివుని అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు,పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఈ శివరాత్రి కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. హిందువుల పవిత్ర పర్వదినాలలో మహాశివరాత్రి ఒకటని, లోకకల్యాణార్థం జరిగే ఈ పవిత్ర పండుగను భక్తిశ్రద్ధల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# బడ్జెట్ సమావేశంలో ఉద్యోగులకు 12వ పిఆర్సీ నిధుల ఊసే లేదు..!

## విద్యా రంగానికి నిధులు కేటాయింపులూ అరకోరే..

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ విమర్శ ..**

బద్వేల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశంలో ఉద్యోగులకు 12వ పిఆర్సీ చెల్లింపుల కోసం బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని, 12వ పిఆర్సీ పై కనీస ప్రస్తావన చేయకపోవడం పట్ల యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని, ఈ బడ్జెట్లో ఉద్యోగులకు 1100 కోట్ల బకాయిలు చెల్లించామని, కాగిత రహిత పెన్షన్ తీసుకురానున్నామని, ఇహెచ్ఎస్ కమిటీ వేశామని, మహిళలకు శిశు సంరక్షణ సెలవులు ఇచ్చామని గొప్పగా చెప్పారని, కానీ ఇంకా చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలకోసం ఎలాంటి నిధులు కేటాయింపు చేయలేదని విమర్శించారు. 12వ పిఆర్సీ కమిషన్ చైర్మన్ నియామకం గురించి గానీ, దానికి సంబంధించిన నిధులు, నాలుగు డీఏ ల గురించి బడ్జెట్ లో కేటాయింపులు గానీ ప్రసంగం లో ఎక్కడ ప్రస్తావించకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 12వ పిఆర్సీచైర్మన్, నాలుగు డిఏలు, ఇతర బకాయిల చెల్లింపులపై ఈ బడ్జెట్ లో కేటాయింపు లేకపోతే మరో బడ్జెట్ వరకు ఎదురుచూడాల్సిందేనా అని ఆయన ప్రశ్నించారు. 12వ పిఆర్సీ గడువు పూర్తయి సుమారుగా మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంతవరకు చైర్మన్ నియామకం గురించి కూడా మాట్లాడకపోవడం పట్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర వ్యతిరేకత ఉన్నారని ,ఈ



విషయం ప్రభుత్వం గుర్తించకపోతే భవిష్యత్తులో తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాల విద్యా రంగానికి సంబంధించి 3,32, 325 కోట్ల బడ్జెట్ లో 32,308 కోట్లు అంటే 9.72 శాతం మాత్రమే కేటాయింపులు చేశారని, గత సంవత్సరం బడ్జెట్ కంటే 0.14% తక్కువ కేటాయింపులు చేయడం ద్వారా ప్రభుత్వ విద్య పట్ల ప్రభుత్వానికి మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర బడ్జెట్లలో 30% నిధులు కేటాయించాలని కొఠారి చెప్పిన సిఫార్సులను ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులకు ఎలాంటి సారూప్యత లేకపోవడం పట్ల ఆయన తీవ్ర నిరసన తెలియజేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం, మనబడి మన భవిష్యత్తు కోసం కేటాయింపు నిధులు కూడా గతం కంటే తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పిఆర్సీ చైర్మన్ నియమించాలని, నాలుగు డిఏలు, ఇతర బకాయిలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 20% నిధులు కేటాయించే విధంగా సవరణ చేయాలని ఆయన కోరారు.

# సొంత గడ్డ రుణం తీర్చుకుంటున్న మంత్రి సత్యకుమార్

**- ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కళాశాల మంజూరు**

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కళాశాల మంజూరు చేయించి తన సొంత గడ్డ రుణం తీర్చుకున్నారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈసీ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి రూ.70 కోట్ల వ్యయంతో యునాని మెడికల్ కళాశాల మంజూరు అయిందని, ఈ కళాశాల మంజూరుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతరం కృషి చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు . ఒకవైపు ఎన్నికల్లో తాను గెలుపొందిన ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూనే మరోవైపు తన స్వస్థలమైన ప్రొద్దుటూరును విస్మరించకుండా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో యునాని మెడికల్ కళాశాల మంజూరు కోసం ఆయన శ్రమించారన్నారు. సొంత గడ్డ అభివృద్ధి పట్ల ఆయన నిబద్ధతకు ఇది నిదర్శనమని కొనియాడారు. ఈ ప్రాంతంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, తాము కలసి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు కోరామని, ఈ విషయమై ఆయన తీవ్రంగా కృషి చేశారని, కాని రాష్ట్రంలో ప్రస్తుతం వైద్య కళాశాలలు ఎక్కువగా ఉన్నాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దాని స్థానంలో యునానీ కళాశాలను మంజూరు చేశారన్నారు. ఈ సందర్బంగా కళాశాల మంజూరు చేసినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య మంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదములు తెలియజేశారని, ఈ యునాని మెడికల్ కళాశాల ద్వారా ప్రాంతంలో వైద్య విద్యా అవకాశాలు విస్తరించి, ప్రొద్దుటూరు అభివృద్ధికి కొత్త దశ ప్రారంభం కానుందని అన్నారు. యునానీ కళాశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంజూరుకు కృషి చేసిన మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దళితుల జంట హత్యలపై సమగ్ర విచారణ జరపకపోతే
# నిరాహార దీక్షలు : ఎమ్మార్పీఎస్

ఖాజీపేట మేజర్ న్యూస్ : వైయస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దళితుల జంట హత్యల ఘటనపై సమగ్ర విచారణ చేపట్టకపోతే రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిరాహార దీక్షలు చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు.ఖాజీపేట లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జిల్లా సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు డి. మరియన్న, చాట్ల జయరాముడు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన బ్రహ్మంగారి మఠం మండలం పరిధిలోని గుండాపురం గ్రామంకు చెందిన మాదిగ కుల యువకుడు ఓబులేసు, అలాగే మూడమాల గ్రామానికి చెందిన కోడూరు సతీష్ అనే ఇద్దరు స్నేహితులు ఒకే రోజున మృతి చెందారని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికీ పూర్తి స్థాయి విచారణ జరగలేదని, మృతుల తల్లిదండ్రులు, బంధువులు, దళిత సంఘాల నాయకుల నుంచి తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసు వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందా? లేక పోలీసుల నిర్లక్ష్యమా? అనే అనేక సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్న నేపథ్యంలో, జిల్లా ఉన్నత పోలీసు యంత్రాంగం మరియు స్థానిక పోలీసు అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుకు



తీసుకురావాలని డిమాండ్ చేశారు. జంట హత్యలకు పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని స్పష్టం చేశారు.

అదే విధంగా, నిర్ణీత గడువులో విచారణ ఫలితాలు వెలువడకపోతే రాష్ట్రవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల ఎదుట నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఖాజీపేట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాము తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.